sunday magazine

ఆదివారం ఆంధ్రజ్యోతి

11 సెప్టెంబర్ 2016

mohan PUBLICATIONS
Mohanpublication.com

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద,
మంత్రశాస్త్ర, స్మార్త గ్రంథములకు
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదురుగా,
రాజమహేంద్రవరం - 533101.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com
Granthanidhi.blogspot.in


ముచ్చటగా 3 తరాల బంధం
'హోమియోకేర్'తో
మా అనుబంధం
'కీళ్ళనొప్పుల' నివారణకు
కాన్స్టిట్యూషనల్ హోమియోపతి
సరైనది.

హోమియోకేర్ ఇంటర్నేషనల్
వరల్డ్-క్లాస్ హోమియోపతి
టోల్‌ఫ్రీ 1800 108 1212
కన్సల్టేషన్ ఉచితం 955 000 1188 / 99
/homeocareint | www.homeocare.in

ఆర్థోపెడిక్స్‌లో మా అడ్వాన్స్‌డ్ స్పెషాలిటీ చికిత్సలు:
ఆస్టియో ఆర్థరైటిస్ | రుమటాయిడ్ ఆర్థరైటిస్ | గౌటీ ఆర్థరైటిస్ | సోరియాటిక్ ఆర్థరైటిస్
మడమ నొప్పి | కీళ్ళ నొప్పులు | స్పాండిలోసిస్ | డిస్క్ సమస్యలు

హైదరాబాద్ (అబిడ్స్, బేగంపేట్, దిల్‌సుఖ్‌నగర్, జూబ్లీ హిల్స్, కూకట్‌పల్లి, మాసబ్ ట్యాంక్, మియాపూర్),
హనుమకొండ, కరీంనగర్, నిజామాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు.
కర్ణాటక | తమిళనాడు | పుదుచ్చేరి

‘సెగ్ వే’ పై స్టయిలిష్‌గా...

ఎంత పెద్ద ‘స్టార్’ అయినా షూటింగ్ స్పాట్‌లో ఒక చోటు నుంచి మరో చోటికి నడవక తప్పదు. షూటింగ్ గ్యాప్‌లో హీరోహీరోయిన్లు కారవాన్లలో (ప్రత్యేక వాహనం) సేదదీరినప్పటికీ ‘షాట్ రెడీ’ అనగానే అందులో నుంచి షూటింగ్ జరుగుతున్న చోటికి నడిచి రావాల్సిందే. అయితే ఇది ఒకప్పటి మాట. ప్రస్తుతం స్టార్లు ఆ కొద్దిపాటి అడుగులు కూడా వేయడం లేదు. ‘సెగ్ వే’ (segway) అనే వ్యక్తిగత స్కూటర్లు వారికి అందుబాటులోకి వచ్చాయి. రెండు చక్రాలు ఉండే స్కూటర్ లాంటి ‘సెగ్ వే’పై నిలబడి డ్రైవ్ చేస్తూ చెమట పట్టకుండా వెళ్తున్నారు. ఈ మధ్యనయితే టీవీ కార్యక్రమాల్లో, అవార్డు ఫంక్షన్లలో కూడా హీరోహీరోయిన్లు వీటిని విరివిగా వాడడం కనిపించింది. ‘సెగ్ వే’లు వచ్చిన తర్వాత స్టార్లు మరింత సుకుమారంగా తయారయ్యారని సెట్లో సెటైర్లు వేస్తున్నారు.

ఇండెక్స్

నా పాట 6
మిట్టపల్లి సురేందర్

ఈ జబ్బులెందుకొస్తాయి 12
షుగరూ బీపీ స్నేహితులా-2

సాహసయాత్ర 14
రాత్రంతా 'కిలిమంజారో' పైకి...

ఇంటెక్ 16
వేగంగా... వినూత్నంగా

కేరింత 18
పుర్రె పూలు

కవర్‌స్టోరీ 8
జియో... ఫైట్ బిగిన్స్!

క్రైమ్ కహానీ 20
ఆసీస్ బామ్మ అదృశ్యం

ఈవారం కవిత 23
కళ్లజోడు

ఈవారం కథ 26
బేతాళుడితో శైలజ

కొత్త పుస్తకాలు 30
మా బడి, అవ్యయ

ఫుడ్‌కోర్ట్ 32
క్యారెట్‌తో...

ఆదివారం ఆంధ్రజ్యోతి

11 సెప్టెంబర్ 2016

టెలీమాల్స్ మంచి సబ్జెక్ట్

ఈ వారం కవర్‌స్టోరీ 'హౌస్‌ఫుల్‌గా టెలీమాల్స్' చాలా బాగుంది. టీవీలో ప్రసారాలను చూసి ఇంతమంది వస్తువులను కొనుగోలు చేస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయాం. కార్యక్రమాల మధ్యలో వచ్చే యాడ్స్‌కు ఇంత క్రేజ్ ఉందని ఇప్పుడే తెలిసింది. ఇంత చక్కని కవర్‌స్టోరీ అందించిన కిరణ్మయిగారికి అభినందనలు.

- వద్ది దుర్గారావు, పోలవరం

•••

'హౌస్‌ఫుల్‌గా టెలీమాల్స్' ఆసక్తికరంగా ఉంది. ఇంటి నుంచే నచ్చిన వస్తువులను ఒక్క ఫోన్‌కాల్‌తో కొనుక్కునే సౌలభ్యమనేది వినియోగదారులందరికీ వరమే. ప్రాంతీయ భాషల్లో ప్రసారం కావడం వల్ల సామాన్యులు కూడా టెక్నాలజీని ఉపయోగించుకునే అవకాశం దక్కింది.

- మంకు శ్రీను, కొప్పర్రు

ఇన్‌బాక్స్

కథ కలత పెట్టింది!

అఫ్సర్ కథ 'ఒక తలుపు వెనక' చాలా కలత పెట్టింది. సమకాలీన పరిస్థితి ఈ కథను మరింత బరువుగా మార్చింది. నెరెటివ్ టెక్నిక్ కత్తిమీద నడకలా ఉంది. ఆవు తోక కత్తిలా మారి ఎంతమందిని చంపుతున్నదో ఎవరైనా కథరాస్తే బావుణ్ను. దళితుడు అన్వర్‌గా, అన్వర్ దళితుడిగా పరివర్తన చెందటమే నిజం.

- జిలుకర శ్రీనివాస్, హైదరాబాద్

•••

అఫ్సర్ కథ చదువుతుంటే అనురాగ్ కశ్యప్ షార్ట్‌ఫిల్మ్‌ను చూసినట్టు అనిపించింది.

- సైఫ్ అలీ సయ్యద్, హైదరాబాద్

•••

పైజ్ కవిత కోసం కథా, కథ కోసం పైజ్ కవితా అన్న సందేహం వెంటాడింది నన్ను. అంత గొప్పగా ఒదిగిపోయింది ఆకలిరాజ్యం సినిమాలో కూటికోసం కూలి కోసం.. అన్న శ్రీశ్రీ కవితలా. గొప్ప సాంఘిక చిత్రణ. మూడు దశాబ్దాల వాస్తవానికి ఆర్ద్రచిత్రణ. భయానక వాస్తవాన్ని బలంగా వినిపించిన గొప్ప కథ.

- బొల్లోజు బాబా, యానాం

కొత్త విషయాలు తెలుసుకున్నాం!

'కృష్ణం వందే జగద్గురుమ్' చదివి చాలా విషయాలు తెలుసుకున్నాం. మన దేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్ వంటి దేశాలలో కూడా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తారని తెలుసుకొని సంతోషించాం. పాకిస్థాన్‌లోని కరాచీలో శ్రీస్వామినారాయణ్ మందిరంలో వేడుకలు జరుగుతాయని చదివి ఆశ్చర్యపోయాం.

- విన్నకోట నర్సింహస్వామి, రాజమండ్రి

మూలాలు తెలుపుతున్నారు

ఆరి సీతారామయ్యగారు రాస్తున్న 'ఈ జబ్బులు ఎందుకొస్తాయి' శీర్షిక ఎంతో ఉపయోగంగా ఉంది. సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా సులువైన భాషలో కొన్నిసార్లు గ్రామీణ జాతీయాలతో జబ్బుకు మూలకారణాలను తెలియజేస్తున్నారు. అవగాహన లేని వైద్యులకు కూడా కనువిప్పు కలిగిస్తున్నారు. మరిన్ని జబ్బులకు మూలకారణాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

- పాతూరి కోటేశ్వరరావు, గుంటూరు

కిక్ వచ్చింది..

'స్కాచ్' కోసం దేవతలే వస్తారట అంటూ సాగిన ట్రావెలోకం చాలా ఆసక్తికరంగా ఉంది. అంత దూరం వెళ్లలేకపోయినా అక్కడి అందాలను ఇక్కడి నుంచే దర్శించిన అనుభూతి కలిగింది. ఇంటెక్ చాలా బాగుంది. పక్కా డైట్‌ను అనుసరించేవారికి హ్యాపీఫోర్క్ చాలా ఉపయోగపడుతుంది. నాలుగు కిలోల రైస్ తిన్న మిజిజున్ గురించి 'అవీ-ఇవీ'లో తెలుసుకొని ఆశ్చర్యపోయాం.

- గుత్తుల రమేష్, నరేంద్రపురం

ఆత్మీయానుబంధం

ఆదివారం ఆంధ్రజ్యోతితో మాకెంతో ఆత్మీయ అనుబంధం. ఏడాదికోసారి వచ్చే వసంతం కోసం ఎదురుచూసినట్టుగా ప్రతీ వారం వచ్చే ఆంధ్రజ్యోతి కోసం మేమెంతో ఎదురుచూస్తాం. కథనాలు, కథల ఎంపికలో చాలా ప్రత్యేకతను చూపిస్తున్నారు.

- సురేష్ కుడిపుడి, నెల్లూరు.

'ఆదివారం అనుబంధం'పై మీ అభిప్రాయాలను శుక్రవారంలోగా అందేలా పంపగలరు. ఆలస్యంగా అందిన ఉత్తరాలు ప్రచురించడం సాధ్యపడదని మనవి. sunday.aj@gmail.com కి మీ ఉత్తరాల్ని మెయిల్ చేయవచ్చు.



హెల్త్ చెకప్

ఆరోగ్యం బాగోలేదని ఆసుపత్రికి వెళితే డాక్టర్ ముందుగా మన బరువు చూసినట్టే... ప్రతీ యేడాది జంతు ప్రదర్శనశాలల్లో జంతువుల ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు వాటి ఎత్తు, బరువులను రికార్డు చేస్తారు. లండన్ జూలో ఇటీవల ఆ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. జూలోని పెద్దపులులు, సింహాలు, మొసళ్లు, పెంగ్విన్లు... అన్నీ కూడా బుద్ధిగా క్రమశిక్షణతో సహకరించాయని జూ నిర్వాహకులు చెప్పారు. ఇక్కడ సీన్ చూస్తుంటేనే ఆ విషయం తెలిసిపోతోంది కదూ!

అవీ ఇవీ

ఒరంగుటాన్ షాపింగ్

అదొక రద్దీగా ఉండే కూడలిలోని షాపింగ్‌మాల్. అందులో ఎవరికి నచ్చిన దుస్తులు వారు ట్రయల్ వేస్తూ, నచ్చినవి బాస్కెట్‌లో వేస్తూ బిజీగా ఉన్నారు. ఇంతలో అక్కడికి ఒకావిడ చంకలో పిల్లాడ్ని ఎత్తుకుని వచ్చినట్టుగా వచ్చింది. దగ్గరికి వెళితేగానీ తెలియలేదు ఆవిడ ఎత్తుకున్నది ఒక బుల్లి ఒరంగుటాన్‌ను అని. దాంతో ఆ మాల్‌లో షాపింగ్‌కు వచ్చినవారంతా ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. చైనాలోని యానన్ ప్రాంతంలో జరిగిన ఈ సంఘటన స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ అసలు విషయమేమిటంటే యానన్ వైల్డ్‌లైఫ్ పార్క్‌లో ఉండే ఆ ఒరంగుటాన్‌కు కొత్త దుస్తులు తీసుకునేందుకు దాని సంరక్షురాలు ఏకంగా వెంట తీసుకొచ్చింది. కొన్ని దుస్తులు తొడిగి చూసి వాటిలో మూడింటిని కొనుక్కుని వెళ్లింది. ట్రయల్ రూమ్‌లో కొత్త దుస్తులను అద్దంలో చూసుకుంటూ ఒరంగుటాన్ తెగ మురిసిపోయిందట.



('రాము' చిత్రంలోని
"దీనులను కాపాడుటకు దేవుడే ఉన్నాడు .." పాటకు)

మనలను కుట్టేందుకు దోమలే ఉన్నాయి
దోమలు కుట్టినవాడు రోగాల పాలౌవుతాడు
దోమలకు రక్తము .. మనుషులకు దురదలు
మమ్ము కుట్టక దూరంగా పోవే .. ఓ దోమా!

పోవే దోమమ్మా ... పోవే దోమమ్మా ..
మమ్ములను కాపడా పోవే దోమమ్మా ..

పేరడీ

మా పాలిటి పిశాచానివి నీవేనమ్మా
ఎగురుకుంటు మా దరికీ వచ్చావమ్మా ..
కరుణలేక ముక్కుతో పొడిచే నీవే
కసిగా మా రక్తం పీల్చే నీవే ..
నీవే దోమా .. నీవే దోమా .. నీవే దోమా ...

దయచేసి మమ్ములను వదలవమ్మా
కరుణజూపి మా దరికి చేరకమ్మా ..
మహమ్మారి జబ్బులను ఇవ్వకమ్మా ..
చేతులెత్తి నిను మేము మ్రొక్కెదమమ్మా ..
మాకభయమిచ్చి దూరంగా పోవే దోమా
పోవే దోమా .. పోవే దోమా .. పోవే దోమా ..

- **కైపు ఆదిశేషారెడ్డి**, నెల్లూరు, 99857 14281

బొంగరాలాట

"జీవితం క్షణభంగురం.."
"క్షణ భంగురం అంటే?"
"నే చెప్పేదీ అదే. జీవితం అర్థమై చావదు.."

- డి. సిద్ధార్థ గౌతమ్

ఫటాఫట్

● పతికాని పతి?
- హోమియోపతి.
● సతికాని సతి?
- వసతి.
● శేషం కాని శేషం?
- విశేషం
● దేహంకాని దేహం?
- సందేహం.

- పంపినవారు: **తటపర్తి రామకృష్ణ**, హైదరాబాదు

క్యా డైలాగ్ హై

● ఈలోకంలో అదృష్టవంతుడు ఎవరో తెలుసా? ఆడపిల్లకు పెళ్లి చేసి పంపిన తర్వాత అర్ధరాత్రి కూతురు దగ్గర నుండి ఫోన్ వస్తుందేమో అని భయపడకుండా గుండెమీద చెయ్యేసుకుని హాయిగా నిద్రపోయేవాడు.

చిత్రం : **శ్రీరస్తు శుభమస్తు**

- పంపినవారు: **అబ్బగాని భాస్కర్**, మహబూబాబాద్

● పదిమంది చేసుకునేది పండగ కాదు. పదిమందితో కలిసి చేసుకునేదే పండగ!

చిత్రం : **సుబ్రహ్మణ్యం ఫర్ సేల్**

- పంపినవారు: **చల్లా దుర్గాప్రసాద్**, పెద్దాపురం

'రాతి బొమ్మలోన కొలువైన శివుడా..' పాట విశేషాలను గతవారం మనతో పంచుకున్న **మిట్టపల్లి సురేందర్** ఈవారం 'కాలి గజ్జె ఘల్లుమంటే .. పల్లె తల్లి మేలుకుంటదో' (రాజన్న) పాట గురించి చెప్పడానికి మళ్లీ వచ్చారు. దీనితో పాటు 'కోనసీమ కొబ్బరాకు లాంటి చిన్నది' అనే అల్లరి పాట కబుర్లూ మోసుకొచ్చారు. ఉరుముల్లాంటి అక్షర విన్యాసాలతో గుండెనే కాదు, మదనుడి విరితూపుల వంటి మాటలతో ప్రేమను సైతం రగిలించగలడని ఈ పాటల నేపథ్యాలు చదివితే మీకే అర్థమతుంది.

కాలి గజ్జె ఘల్లుమంటే ...

రాజన్న సినిమా మ్యూజిక్ కంపోజింగ్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరుగుతోంది. కీరవాణి గారు తెలంగాణ జానపద పాటలా ఉండే పాట కోసం వెతుకుతున్నారు.. అదే సమయంలో అక్కడే 'పోరు తెలంగాణ' సినిమా రీరికార్డింగ్ జరుగుతోంది. ఆర్. నారాయణమూర్తి గారిని కలిసి కీరవాణిగారు "మీ సినిమాలకు ప్రజాకవులు పనిచేస్తారు కదా.. రాజన్న సినిమా కోసం నాకు ఫోక్ సాంగ్స్ రాసే అందెశ్రీ కావాలి" అని అడిగారు. అప్పుడు మూర్తి

గారు "ఒక యంగ్ టాలెంటెడ్ పర్సన్ ఉన్నాడు. చాలా బాగా రాస్తాడు. ఇటు జానపదాలు రాయగలడు, అటు మాస్ పాటలు కూడా రాయగలడు. నాకు చాలా ఇష్టం అతనంటే.." అని నా పేరు చెప్పారట. ఎన్నో సినిమాలు తీయడమే కాకుండా సంగీత దర్శకత్వం కూడా చేసిన మూర్తి గారు నా గురించి అంత బాగా మెచ్చుకోవడం నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఆయనే నా ఫోన్‌నెంబర్ కీరవాణిగారికి ఇచ్చారు. ఒకరోజు కీరవాణిగారి మేనేజర్ బాషా ఫోన్ చేసి ప్రసాద్ ల్యాబ్స్‌కి రమ్మన్నారు. ప్రసాద్‌ల్యాబ్‌లో పాట పాడాలనేది నా జీవిత లక్ష్యం. అలాంటిది కీరవాణి లాంటి పెద్ద మ్యూజిక్ డైరెక్టర్ నుంచి ప్రసాద్ ల్యాబ్‌కి రమ్మని పిలుపు రావడంతో తెగ ఆనందపడిపోయాను. వెళ్లగానే విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో నా దగ్గరున్న పాటలు వినిపించమన్నారు. మూడు పాటలు వినిపించాను. అవి విన్న తర్వాత కీరవాణిగారు "ఇలా కాదమ్మా.. నేనో సందర్భం ఇస్తాను. దానికి తగ్గట్టుగా పాట రాయగలవా?" అని అడిగారు. రాస్తానని అన్నాను.

రాజన్న కూతురు మల్లమ్మ ఎప్పుడూ పాటలు పాడుతూ ఉంటుంది. అది ఇష్టంలేని తాత.. ఆమెను కొట్టడానికి కర్ర పట్టుకొని వెంటపడుతూ ఉంటాడు. తాతకు దొరకకుండా తప్పించుకుంటూ మల్లమ్మ గోదారి ఒడ్డున పాట పాడుతూ ఉంటుంది. ఆ సందర్భానికి తగిన పాట కావాలని అడిగారు...

కాలి గజ్జె ఘల్లుమంటే పల్లె తల్లి మేలుకుంటదో...
మా అమ్మలారా.. అక్కలారా..
డోలు డప్పు గొల్లుమంటే.. ఊరువాడ ఊగుతుంటదో...
మా అన్నలారా.. తమ్ములారా..
గొంతెత్తి పాడుతుంటే.. హైలెస్సో...హైలెసా...
తేనెలూరి పాడతాయి... హైలెస్సో.. హైలెసా...
అడవిలోన జీవరాశులన్ని.. గూడువదిలి వచ్చి..
ఆటలాడి అలసిపోతయో....

అని అప్పుడే అక్కడే కూర్చొని రాసి ఇచ్చాను. పాడి వినిపించమన్నారు. పాడాను. బాగుందని ల్యాబ్ లోపలికి తీసుకెళ్లి, ఆయనే స్వయంగా హెడ్‌సెట్ పెట్టి నీకు ఎలా పాడాలనిపిస్తే అలా పాడమని అన్నారు. పాడాను. మళ్లీ ఇంకోసారి పాడమన్నారు. రెండోసారి పాడినప్పుడు జీవన్‌గారు రికార్డు చేశారు. జీవన్‌గారు 'బస్‌స్టాప్', 'ఈరోజుల్లో' సినిమాలకు మ్యూజిక్ డైరెక్టర్. రాజన్న సినిమా సమయంలో కీరవాణి దగ్గర కీబోర్డు ప్లేయర్‌గా చేస్తున్నారు. గంటలోనే సాంగ్ రికార్డింగ్ పూర్తయింది. సినిమా విడుదలయ్యాక చాలా మంచి పేరొచ్చింది. ఎన్నో ప్రశంసలు అందుకున్నాను. రాజమౌళిగారు, రాజన్న డైరెక్టర్ విజయేంద్రప్రసాద్ గారు ఆడియో రిలీజ్ ఫంక్షన్‌లో, మళ్లీ సినిమా సక్సెస్‌మీట్‌లో నా గురించి మళ్లీ మళ్లీ చెప్పడం వల్ల నాకు చాలా గుర్తింపు వచ్చింది. ఎన్నో అవకాశాలు వచ్చాయి. కాని అవన్నీ కూడా అలాంటి ఫోక్‌సాంగ్స్ కావాలని అడిగే వాళ్లనుంచే. అయితే ఫోక్ మాత్రమే రాసే రచయితగా మిగిలిపోవడం నాకు ఇష్టంలేదు. అందుకే సున్నితంగా ఎన్నో పెద్ద అవకాశాలను తిరస్కరించాను.

తేజాగారి స్వయంవరంలో నేనే గెలిచాను..

ఏ సినిమా తీసినా అందులో ఒక ఫోక్ సాంగ్ పెట్టడం తేజాగారికి అలవాటు. అలా నితిన్‌తో తీస్తున్న 'ధైర్యం' సినిమాలో ఫోక్ సాంగ్ కోసం వెతుకుతున్నారు. ఆ సినిమాకు అనూప్ రూబెన్స్ మొదటిసారి సంగీత దర్శకత్వం చేస్తున్నారు. నా జానపద పాటలు విని నన్ను పిలిపించారు. తేజా ఎవరినీ బ్లైండ్‌గా ఎంకరేజ్ చేయరు. టాలెంట్ ఉన్నవాళ్లను మాత్రమే ఎంకరేజ్ చేస్తారు. ఆయన ఆ సినిమా కోసం ఒక స్వయంవరం ప్రకటించారు. ఒక సందర్భం చెపితే దానికి తగ్గట్టుగా పాట రాయాలి. నాలానే చాలామంది జానపద రచయితలు వచ్చారు. ఆయన మా దగ్గరికి వచ్చి "మీ దగ్గరున్న మంచి పాటలు తీసుకొని మా సినిమాలో వాడుకుంటే.. ఆ పాట హిట్ అవ్వొచ్చు. కాని అవకాశాలన్నీ ఇలాగే వస్తాయని మీరు అనుకుంటే.. ఇండస్ట్రీలో నెగ్గుకురాలేరు. కాబట్టి ఇప్పుడో సందర్భం చెబుతాను. ఎవరు దానికి తగ్గట్టుగా పాట రాస్తే వారికే అవకాశం" అని ప్రకటించారు. ఒక అమ్మాయి గోదారి ఒడ్డున వెళ్తుంటే.. ఆమె అందాన్ని వర్ణిస్తూ ఒక అబ్బాయి పాడే పాట రాయమని చెప్పారు. తేజాగారి ఆఫీస్ ముందు ఉండే వెంకటేశ్వర స్వామి గుడిలో కూర్చొని ఆ సందర్భాన్ని ఊహించుకుంటూ ఇలా రాశాను ...

కోనసీమ కొబ్బరాకు లాంటి చిన్నది..
దీని అందమంత చీరకట్టు తీరులున్నది...
ఏటవాలు సోకులున్న ఎంకి పిల్లది...
నన్ను ఏకధాటిగా చూసి చంపుతున్నది...

అని రాసి తేజాగారికి చూపించాను. అయన బాగుందని నన్ను పక్కకు కూర్చోబెట్టారు. మిగిలిన వారందరివి కూడా చూశారు. ఆయనకవేమీ నచ్చలేదు. అందరినీ పంపించేశారు. ఆఫీస్‌లో నితిన్, అనూప్‌రూబెన్స్, సుధాకర్‌రెడ్డిగారు, నారాయణదాస్ నారంగ్‌గారు ఉన్నారు. అప్పుడు సినిమాలో సందర్భం చెప్పారు.

కాలేజ్‌కి వచ్చిన ఒక పూర్వ విద్యార్థి బుద్ధిగా చదువుకుంటున్న విద్యార్థులను చూసి ఆశ్చర్యపోతాడు. తాను కాలేజిలో ఉన్నప్పుడు చేసిన అల్లరిని జూనియర్స్‌కి వివరిస్తుంటాడు. అప్పట్లో ప్రతిరోజూ ఒక ఫ్రెషర్స్‌డేలా ఉండేదని చెబుతాడు. ఆ సినిమాలో నితిన్ తెలంగాణ యాసలో మాట్లాడతాడు. కాబట్టి తెలంగాణయాసలోనే పాట ఉంటే బాగుంటుందన్నారు. నాలుగు రోజులు సమయం తీసుకొని పాట పూర్తిచేశాను. అదే...

బైపీసీ బద్మాషి పోరి బాగుంది మామో..
ఏం తెలియని ఎంపీసీ పోరీ... యేముంది మామా..
కత్తి లాంటి పోరి రో... ఖతర్నాక్ ప్యారీ రో...
మామో...మామో...
మతిపోయే మనసైంది చాలా...
మామో నా గుండెకు గాలమేసే బాల..

వినగానే ఎటువంటి మార్పులు లేకుండా ఓకే చేశారు తేజాగారు. బేగంపేటలోని నగిల్లా కాంప్లెక్స్‌లో అనూప్ రూబెన్స్ పర్సనల్ థియేటర్‌లో పాటను రికార్డు చేశారు. గిటారుపై మొదట నేనే పాట పాడాను. తర్వాత రవివర్మ గారితో పాడించారు. పాట చాలా పెద్ద హిట్ అయ్యింది. చాలా అవకాశాలు వెతుక్కుంటూ వచ్చినా ఆ సమయంలోనే నేను మళ్లీ వరంగల్‌కు వెళ్లిపోవడంతో ఇండస్ట్రీతో పెద్ద గ్యాప్ వచ్చింది.

వీటితో పాటు ఒక తెలంగాణ చానెల్ కోసం నేను రాసిన "జననీ.. జననీ.. జననీ.. జై తెలంగాణ.. నీ వంటి తల్లిలేదే జగతి లోనా..." పాట కూడా చాలా పాపులర్ అయింది. తెలంగాణ ఆవిర్భావ సంబరాల్లో ఈ పాట పదేపదే వినబడడం అంతకు మించిన ఆనందాన్నిచ్చింది.

● మిట్టపల్లి సురేందర్ - **99630 07530**

- రాముడు

జియో... fight begins

1 వి. శ్రీనివాస్

సైలెంట్‌గా, స్టడీగా సాగుతున్న టెలికామ్ నెట్‌వర్క్‌లో కలకలం... 'ఎయిర్‌టెల్'కు ఏం చేయాలో పాలుపోవట్లేదు. 'వొడాఫోన్' ఒడ్డెక్కేదారి వెతుక్కుంటోంది. 'బిఎస్ఎన్ఎల్' బేజారయ్యింది. 'ఐడియా' ఫేడయ్యింది. 'డొకొమో' తికమకపడుతోంది. 'టెలినార్' టవరెక్కి కూర్చుంది. 'ఎయిర్‌సెల్'కు ఏడుపొక్కటే తక్కువ. కొంతకాలంగా దేశమంతా ఊపిరి బిగబట్టి ఎదురుచూస్తున్న రిలయన్స్ 'జియో' ఆగమనం టెలికామ్ రంగాన్ని అనుకున్నట్టే ఆగమాగం చేసింది. అన్ని నెట్‌వర్క్‌లకు కునుకు లేకుండా చేసింది. చవక ధరల 'ఆఫర్ల' వల వేసి 'ఆర్‌జియో' అతి తక్కువ కాలంలోనే కోట్లాది కనెక్షన్లను కొల్లగొట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. ఈవారం కవర్‌స్టోరీ ఈ టెలికామ్ వార్‌పైనే.

టెలికామ్‌లో తాజా సంచలనం...రిలయన్స్ జియో.

ఇది ఒక కుబేరుని వ్యాపార కాంక్ష. ప్రత్యర్థి సంస్థలను వెన్నాడే పీడకల.

మొబైల్ వినియోగదారులకు మాత్రం ప్రస్తుతానికి పండగ.

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 4జి సర్వీసుల్లోకి జియో ఆగమనాన్ని లాంఛనంగా ప్రకటించగానే టెలికామ్ మార్కెట్లో ప్రకంపనలు మొదలయ్యాయి. జియో అంటే హిందీలో జీవించమని. తనను తాను జియో అని దీవించుకుంటూ పోటీ సంస్థలకు మరణశాసనాన్ని రాస్తోంది ఆర్‌జియో అని విమర్శలొస్తున్నాయి. కారు చౌక రేట్లతో ఇంటర్‌నెట్ డేటా, దేశంలోని ఏ ప్రాంతానికైనా ఫోన్ చేసి ఫ్రీగా మాట్లాడుకునే వెసులుబాటు, ఎన్ని సంక్షిప్త సందేశాలైనా ఉచితంగా పంపుకునే సౌకర్యం... ఇంతకంటే ఒక మొబైల్ వినియోగదారుడికి ఇంకేం ఆకర్షణ కావాలి? పైగా వెల్‌కమ్ ఆఫర్ కింద డిసెంబర్ 31 వరకు జియో సర్వీసులన్నీ పూర్తి ఉచితంగా వినియోగించుకునే వెసులుబాటు. దేశీయ టెలికామ్ మార్కెట్లో జియో వ్యూహం ఒక కొత్త సంచలనానికి తెరతీసింది. మొబైల్ ఫోన్ వినియోగ అలవాట్లను పూర్తిగా మార్చేయనుంది. మనల్ని గంటలతరబడి ఫోన్లలో మాట్లాడుకునేందుకు, ఇంటర్‌నెట్‌లో నిక్షిప్తమై ఉన్న ట్రిలియన్ గిగాబైట్ల డేటాను యాక్సెస్ చేసేందుకు అది ఉత్తేజపరుస్తోంది. యూత్‌లో డేటా పట్ల క్రేజ్ చాలా ఉంది. వినోదం కోసమే కాదు- కెరీర్, విజ్ఞానం, వ్యక్తుల మధ్య, వ్యక్తులకు సంస్థలకు మధ్య నిరంతర కమ్యూనికేషన్ సంబంధాల కోసం డేటా ఇప్పుడు వారికి చాలా అవసరం. అందుబాటులో లేని ధరలే డేటా వినియోగవ్యాప్తికి అడ్డంకిగా ఉన్నాయి. ఆర్‌జియో దానిని బద్దలు కొట్టినట్టు చెబుతోంది. నవతరం అవసరాన్ని వ్యాపార అవకాశంగా ఒడిసిపట్టుకొంది. టెలికామ్‌లోని ఈ పోటీ ప్రజాజీవనంలో ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పార్శ్వాలను ప్రభావితం చేసే అవకాశముంది.

ధరల యుద్ధం ఏకపక్షమేనా?...

జియో రంగ ప్రవేశంతో ప్రస్తుతం మార్కెట్లో ఉన్న టెలికామ్ కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను సమూలముగా మార్చక తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత టెలికామ్ కంపెనీలకు వాయిస్ కాల్సే ప్రధాన రాబడి మార్గం. డేటా వారికి సెకండరీ. ఇటీవల కాలంలో డేటా వినియోగం పెరుగుతున్నా 70-80 శాతం రెవెన్యూ వాయిస్ కాల్స్ ద్వారానే ఆయా కంపెనీలకు సమకూరుతోంది.

అయితే ఆర్‌జియో డేటాను ప్రథమ స్థానానికి తెచ్చి వాయిస్ కాల్స్‌ను పూర్తి ఉచితంగా మార్చేసింది. పైగా ప్రత్యర్థి టెలికామ్ కంపెనీలు డేటాకు వసూలు చేస్తున్న చార్జీల్లో 10-20 శాతం రేట్లకే డేటాను అందించనున్నట్టు ప్రకటించింది. మొత్తం పది రకాల టారిఫ్ ప్లాన్స్‌ను ప్రకటించింది. ప్రస్తుతం అందరూ ఒక జిబి డేటాకు 250 రూపాయల వరకు వసూలు చేస్తుంటే, ఆర్‌జియో ఒక్కో ప్యాక్‌నూ వినియోగాన్ని బట్టి ఒక జిబి డేటాకు గరిష్ఠంగా 50 రూపాయలే వసూలు చేయనున్నట్టు ముకేశ్ అంబానీ ప్రకటించారు. జియో 4జి సర్వీసులను సామాన్యులకు కూడా అందుబాటులోకి తెచ్చేందుకు 2999 రూపాయలకే లైఫ్ బ్రాండ్‌తో స్మార్ట్‌ఫోన్లను కూడా మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. ఆర్‌జియోను ఢీ కొనాలంటే ప్రస్తుత వాయిస్ నెట్‌వర్క్ నుంచి కంపెనీలు పూర్తిగా డేటానెట్‌వర్క్‌కు మారాల్సి ఉంటుంది. అది ఒక్కరోజులో జరిగే పని కాదు. చాలా సమయం పడుతుంది. టెక్నాలజీపై కూడా భారీ మొత్తాలు ఇన్వెస్ట్ చేయాలి. నెట్‌వర్క్‌ను విస్తరించాలి. ఇప్పటికే టెలికామ్ కంపెనీల ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కొత్త అప్పులు అసాధ్యం. మూలధనం సమకూర్చే పరిస్థితుల్లో ప్రమోటర్లు ఉన్నారా అన్నది అనుమానమే. నిదానంగా రంగంలోకి దిగిన కారణంగా రిలయన్స్ జియో అలవోకగా 5జికి కూడా అప్‌గ్రేడయ్యే అవకాశం ఉంది. ఆ ఏర్పాట్లతోనే రంగంలోకి దిగింది.

ఇప్పుడున్న టెలికామ్ సంస్థలు 2జి నుంచి 3జికి అప్‌గ్రేడ్ కావడానికే కోట్ల రూపాయలు వెచ్చించాయి. 3 జి సర్వీసులనే ఇంకా పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేలేదు. ఈ లోపే 4జి టెక్నాలజీతో రిలయన్స్ జియో విరుచుకుపడుతోంది. ఆర్‌జియోకు 4జి సర్వీసులను అందించడానికి అవసరమైన స్పెక్ట్రమ్ దేశంలోని మొత్తం 22 సర్కిళ్లలోనూ ఉంది. ప్రస్తుతం మార్కెట్‌ను ఏలుతున్న భారతి ఎయిర్‌టెల్‌కు కేవలం 15 సర్కిళ్లలో మాత్రమే 4 జి సర్వీసులకు అవసరమైన స్పెక్ట్రమ్ ఉంది. ఐడియాసెల్యులార్‌కు పది సర్కిళ్లలో, వొడాఫోన్‌కు 8 సర్కిళ్లలో మాత్రమే 4జి సర్వీసులకు అవసరమైన స్పెక్ట్రమ్ ఉంది. ఇప్పటికిప్పుడు వారు దేశమంతా స్పెక్ట్రమ్‌ను సమకూర్చుకోవడం సాధ్యం కాదు. ఈ దిగ్గజాల పరిస్థితే ఇలా ఉంటే, మధ్యతరహా సంస్థలైన ఎయిర్‌సెల్, టాటా డొకోమో, టెలినార్ వంటి చిన్న ప్లేయర్స్‌కు జియో ప్రారంభించిన క్రీడ ప్రాణాంతకంగా పరిణమించింది. అనిల్ అంబానీ సంస్థ ఆర్‌కామ్ కూడా ఈ సంక్షోభంలో వణికిపోతున్నది. అయితే స్థూలంగా చూస్తే పరిస్థితి ప్రస్తుత టెలికామ్ కంపెనీలకు ప్రతికూలంగా కనిపిస్తున్నా లోతుల్లోకి వెళ్లిచూస్తే మరీ అంత తీవ్రమేమీ కాదని కొందరు విశ్లేషకులు అంటున్నారు.

అంబానీలను అంచనా వేయలేకపోయారు...

రిలయన్స్ గురించి తెలుసు. రిలయన్స్ వ్యాపార వ్యూహాల గురించీ, అపారమైన అర్థబలం కారణంగా మార్కెట్లను తనకు అనుకూలంగా తిప్పుకోవడానికి రిలయన్స్ వేసే ఎత్తుల గురించీ తెలుసు. అయినా ప్రత్యర్థి టెలికామ్ సంస్థలు జాగ్రత్తపడలేదు. నాలుగైదేళ్లుగా టెలికామ్ మార్కెట్లో తనదైన శైలిలో విరుచుకుపడేందుకు ముకేశ్ పావులు కదుపుతున్నారు. నిజానికి ఆర్‌జియో సర్వీసులు ఏడాది క్రితమే ప్రారంభం కావాలి. ఈ జాప్యాన్ని ప్రత్యర్థి సంస్థలు

వైఫల్యంగానే జమకట్టాయి. అయితే వారు రిలయన్స్ సామర్థ్యాన్ని సరిగా అంచనా వేయలేదు. నిజానికి ప్రపంచవ్యాప్తంగా టెలికామ్ కంపెనీలు డేటాకు మాత్రమే చార్జీలు వసూలు చేస్తూ కాల్స్ ఉచితంగా ఇస్తున్నారు. ఇండియాలో మాత్రమే డేటాకు, వాయిస్‌కు కూడా ఎడాపెడా వసూలు చేస్తూ వచ్చారు. సరిగ్గా ఈ అంశంపైనే జియో తన వ్యాపార వ్యూహాన్ని తయారు చేసింది. ఆర్‌జియో ఇప్పటికే లక్షా యాభై వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి దేశవ్యాప్తంగా 90 వేల టవర్స్‌ను ఏర్పాటు చేసింది. 2.5 లక్షల కిలోమీటర్ల మేర ఆప్టిక్ ఫైబర్ కేబుల్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసింది. మొబైల్ టవర్స్ అంటే భారీ వైఫై సెంటర్స్ వంటివి. వీటిని కనెక్ట్ చేసేందుకు ఆప్టిక్ ఫైబర్ నెట్‌వర్క్ ఉపయోగపడుతుంది. ఐఎస్‌పి కేంద్రం నుంచి డేటా కేబుల్ ద్వారా టవర్‌కు, అక్కడి నుంచి వైర్‌లెస్‌లో వినియోగదారులకు చేరుతుంది. దేశవ్యాప్తంగా 10 లక్షల వైఫై హాట్‌స్పాట్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్టు జియో చెబుతోంది. జియో సబ్‌స్క్రయిబర్స్‌కు ఈ వైఫై స్పాట్స్‌లో అన్‌లిమిటెడ్ డేటా యాక్సెస్ కల్పిస్తారు. ఆర్‌జియో అంతర్జాతీయ కాల్స్ కూడా సరసమైన ధరలో ఇస్తామని ప్రకటించింది. ఇప్పుడున్న ఇంటర్‌నేషనల్ కాల్ చార్జీలు జేబులకు కన్నం వేసే స్థాయిలో ఉన్నాయి. ఆర్‌జియో దీనినీ తిరగరాయనుంది. ఇందుకు సంస్థకు ఉన్న సొంత నెట్‌వర్క్ కూడా ఒక కారణం. రెండు అంతర్జాతీయ సబ్‌మెరైన్ కేబుల్ లాండింగ్ సిస్టమ్స్‌లో భాగస్వామిగా ఉంది రిలయన్స్. బే ఆఫ్ బెంగాల్ గేట్‌వేగా వ్యవహరించే

కర్ లో దునియా ముట్టీ మే...

రిలయన్స్ గ్రూప్ టెలికమ్యూనికేషన్స్‌లోకి ప్రవేశించాలన్నది సంస్థ వ్యవస్థాపకుడు ధీరూభాయ్ అంబానీ కల. సామాన్యులకు మొబైల్ ఫోన్లను చేరువ చేయడమే వ్యాపార వ్యూహంగా, కారు చౌకరేట్లతో పుష్కరకాలం క్రితం రంగంలోకి వచ్చిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ అప్పట్లో అతిపెద్ద సంచలనం. 'కర్ లో దునియా ముట్టీ మే' (ప్రపంచాన్ని గుప్పిట పట్టుకో) అంటూ ఆర్‌కామ్ ఒక ప్రభంజనంలా టెలికామ్ మార్కెట్‌పై విరుచుకుపడింది. అయితే అనేక కారణాల వల్ల ఆ దూకుడు అంతే తొందరగా చప్పబడిపోయింది. ఆస్తుల విభజనలో టెలికామ్ వ్యాపారం తమ్ముడు అనిల్ అంబానీ పరమైంది. ఆర్‌కామ్ చేజారినా టెలికామ్‌పై ఆసక్తి ముకేశ్‌లో తగ్గలేదు. సమయం కోసం కాచుకున్నాడు. అవకాశం రాగానే అందిపుచ్చుకున్నాడు. నిజానికి ఆర్‌కామ్ కంటే కూడా ఆర్‌జియోకు సరిగ్గా సరిపోయే నినాదం.. 'కర్ లో దునియా ముట్టీ మే'. అయితే పాతకథ మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలి.

8000 కిలోమీటర్ల పొడవైన సబ్‌మెరైన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ మలేసియా, సింగపూర్‌లను చెన్నైతో కలుపుతోంది. ముంబైని యూరప్, ఆఫ్రికా, ఆసియా దేశాలతో అనుసంధానం చేసే 20 వేల కిలోమీటర్ల మరో సబ్‌మెరైన్ ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లో కూడా రిలయన్స్ భాగస్వామి. మొబైల్ ఫోన్ల తర్వాత నేరుగా ఆప్టిక్ ఫైబర్ నెట్‌వర్క్‌తో ఇళ్లను కూడా కనెక్ట్ చేయడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న ఈ ఇన్‌ఫ్రా ప్రకారం టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ సర్వీసులన్నీ ఆర్‌జియో అందించగలుగుతుంది. దేశవ్యాప్తంగా మల్టీసిస్టమ్ ఆపరేటర్‌గా (ఎంఎస్‌ఒ) సర్వీసులు అందించేందుకు కూడా ఆర్‌జియోకు లైసెన్స్ ఉంది. అంటే వ్యక్తులనే కాదు ఇళ్లను కూడా ఆర్‌జియో కమ్మేయనుంది. ప్రస్తుతం టెలికామ్ ఆపరేటర్‌గానే ఉన్నా ఆర్‌జియో బహుముఖ విస్తరణ ఎంతో దూరంలో లేదు.

3జి సామర్థ్యంలో 4జి సర్వీసులు

ఆర్‌జియోను వ్యాపారపరంగా ముందుకు తేవడంలో ముకేశ్-నీతా అంబానీల కవలలు ఇషా అంబానీ, ఆకాశ్ అంబానీ కీలకభూమిక పోషించారు. వీరి పాత్రను ముకేశ్ అంబానీ స్వయంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ వాటాదారుల సమావేశంలో శ్లాఘించారు. ఈ ఇద్దరు వారసులూ ఆర్‌జియోలో డైరెక్టర్లుగా ఉన్నారు. వీరిద్దరూ ఆర్‌జియో క్యాంపస్ నుంచే పనిచేస్తున్నారు. ఈ క్యాంపస్ ముంబై శివార్లలో ఉంది. విశాలమైన అద్దాల మేడలు. చక్కగా తీర్చిదిద్దిన లాన్స్, భారీ స్థాయి జియో లోగోలు....అంబానీ విజన్‌కు ప్రతీకగా ఉంటుందని అంటారు. వారానికోసారి ముకేశ్ ఈ క్యాంపస్‌ను హెలికాప్టర్లో సందర్శిస్తుంటారు. ఇక్కడ 15 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారితో కలిసి వందలమంది కన్సల్టెంట్లు, సర్వీస్ ప్రొవైడర్స్ పనిచేస్తున్నారు.

ఆకాశ్ అంబానీ, ఇషా అంబానీ

4జిపైనే అన్నీ...

ఇతర టెలికామ్ ఆపరేటర్లకు 4జి సర్వీసుల్లో ఉన్నా వారికి 2జి, 3జి సర్వీసులు కూడా ఉన్నాయి. కానీ ఆర్‌జియోకు కేవలం 4జి సర్వీసులు మాత్రమే ఉన్నాయి. 2జి సర్వీసులు ప్రధానంగా మొబైల్ వాయిస్ కాల్స్‌కు, టెక్ట్స్ మెసేజ్‌లకు ఉపయోగం. 3జి ఇంటర్‌నెట్ యాక్సెస్‌కు ఉపయోగం. అయితే ఇందులో వేగానికి పరిమితులున్నాయి. 4జి అత్యంత వేగంగా ఇంటర్‌నెట్‌ను యాక్సెస్ చేయడంతో పాటు స్పీడ్‌గా డౌన్‌లోడ్ చేసేందుకు ఉపయోగపడుతుంది. 3జి కంటే 5-7 రెట్లు ఎక్కువ స్పీడ్ ఇందులో సాధ్యం. 3జి ఫోన్‌లో ఒక మ్యూజిక్ ఆల్బమ్ డౌన్‌లోడ్ చేయడానికి 20 నిమిషాలు పడితే 4జిలో 3 నిమిషాలు పడుతుంది. 4జి నెట్‌వర్క్ ప్రధానంగా డేటా కోసం ఉద్దేశించింది. ఇది ఐపి బేస్డ్ టెక్నాలజీ. దీనిపైనే వాయిస్ సర్వీసులను కూడా అందించేందుకు రిలయన్స్ జియో వాయిస్ ఓవర్ ఎల్‌టిఇ (వోల్టే) టెక్నాలజీని ముందుకు తెచ్చింది. 2జి, 3జి కంటే స్పష్టంగా, అద్భుతంగా వాయిస్ సర్వీసు 4జిలో ఉంటుందని చెబుతోంది.

వోల్టే టెక్నాలజీ ఉన్న ఏకైక టెల్కో కూడా జియోనే. ఇతర ఆపరేటర్లు 4జి నెట్‌వర్క్‌పై కాల్స్ వస్తే 2జి లేదా 3జికి స్విచ్ కావాల్సి ఉంటుంది. దానివల్ల సర్వీసు నాణ్యతలో తేడా వస్తుంది. ఆర్‌జియోతో అలాంటి ఇబ్బంది లేదు. ఆర్‌జియో కేవలం 4జి ఆపరేటర్ మాత్రమే.

అంబానీ 'డేటాగిరి'...

టెలికామ్ సర్వీసులను టార్గెట్‌గా పెట్టుకున్న రిలయన్స్ విస్తారమైన స్థాయిలో మీడియా కంటెంట్‌ను సబ్‌స్క్రయిబర్స్ కోసం సమీకరించి పెట్టింది. రిలయన్స్ తన అనుబంధ సంస్థల ద్వారా మీడియా రంగంలోకి కూడా ప్రవేశించింది. సొంత టీవీచానళ్లను, మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకుంది. జియో తన లైబ్రరీలో కోటి పాటలు, ఆరువేల సినిమాలు, 60 వేల మ్యూజిక్ వీడియోలు, టెలివిజన్ షోలకు సంబంధించిన లక్ష ఎపిసోడ్స్‌ను అందుబాటులో ఉంచింది. జియో 4జి ఫోన్‌లో 300 టీవీ చానళ్లను, 40 హెచ్‌డి చానళ్లను లైవ్‌గా చూడొచ్చు. పోటీ సంస్థలు డేటా ట్రాన్స్‌మిషన్ కోసం 12-24 ఫైబర్స్ ఉపయోగిస్తుంటే జియో 96 లేదా 288 ఫైబర్స్ ఉపయోగిస్తోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల స్పీడ్, బాండ్‌విడ్త్ ఎక్కువగా ఉంటాయి. జియో వినియోగదారులకు డిసెంబర్ 31లోపు 15 వేల రూపాయల విలువజేసే అప్లికేషన్సను ఉచితంగా అందజేస్తోంది. అయితే ఈ 'డేటాగిరి'కి చెక్ పెట్టే సామర్థ్యం ఎయిర్‌టెల్, ఐడియాలకు ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు.

భారీ టార్గెట్...

అతి స్వల్పకాలంలో 10 కోట్ల మంది సబ్‌స్క్రయిబర్స్‌ను సంపాదిస్తామని ముకేశ్ అంబానీ ప్రకటించారు. ఇదేం కష్టమైన టార్గెట్ కాకపోవచ్చు. ఇప్పటికే ఉచిత సర్వీసుల ఆఫర్‌తో దాదాపు 5 కోట్లమంది వరకు ఆర్‌జియో సర్వీసుల కోసం నమోదు చేసుకున్నట్టు చెబుతున్నారు. ఏడాది కాలంలోనే అది 10 కోట్ల మంది టార్గెట్‌ను సాధించే అవకాశముంది. దేశంలో ఇప్పటికీ ఫీచర్ ఫోన్లదే హవా. ఇప్పుడిప్పుడే స్మార్ట్‌ఫోన్ల మార్కెట్ విస్తరిస్తోంది. టెలికామ్ వినియోగదారుల్లో 30-40 కోట్ల మంది మాత్రమే ఇంటర్నెట్ వినియోగదారులున్నారు. ఈ సంఖ్య విస్తృతి పెరిగితే తప్ప జియోకు సబ్‌స్క్రయిబర్స్ సంఖ్య ఆశించిన రీతిలో దూసుకుపోదు. రాబడులకు సంబంధించి మార్కెట్ అంచనాలు భారీగా ఉన్నాయి. ఒక ఎనలిస్టు లెక్కల ప్రకారం, ఒక్కో జియో సబ్‌స్క్రయిబర్ నెలవారీ వినియోగం సగటున 250 రూపాయలున్నా ఏడాదికి 3,000 రూపాయలవుతుంది. 10 కోట్లమందిపై ఈ మొత్తం 30 వేల కోట్ల రూపాయలకు చేరుతుంది. అంటే తొలి ఏడాదే ఆర్‌జియో రాబడి 30 వేల కోట్ల రూపాయలను చేరుతుందన్నమాట. వినియోగదారుల సంఖ్య పెరిగినా, డేటా వినియోగం పెరిగినా ఈ రాబడిలో మరింత వృద్ధి ఉంటుంది. మరికొందరి అంచనా ప్రకారం లాభనష్టాలు లేని స్థాయికి రావడానికే మూడేళ్ల కాలం పడుతుందని. అయితే ఈ లెక్కలన్నీ వేసుకున్నంత ఈజీగా ఉండవు. ఆచరణలో ఉండే ఇబ్బందులు ఎలాగూ ఉంటాయి. ఆర్‌జియోపై లక్ష కోట్ల రూపాయల వరకు రుణభారం ఉంది. పైగా ఇంటర్ కనెక్ట్ చార్జీల మోత ఎలాగూ ఉంటుంది. ఇతర నెట్‌వర్క్‌లకు జియో వినియోగదారులు చేసే కాల్స్‌కు చార్జీలను ఆర్‌జియో చెల్లించాల్సి ఉంటుంది. పైగా ప్రత్యర్థి సంస్థలను తక్కువగా అంచనా వేయడానికి లేదు. ఒక జీబీ డేటాకు 50 రూపాయలేనని చెబుతున్న జియో అంత స్పష్టమైన టారిఫ్‌తో ప్లాన్స్ ఏమీ ప్రకటించలేదు. 4999 రూపాయల టారిఫ్‌లో మాత్రమే ఒక జీబీకి 50 రూపాయలు చార్జ్ చేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. ఇతర ప్యాక్స్‌కు ప్రత్యర్థి టెలికామ్ కంపెనీలు తేలిగ్గా పోటీ ఇస్తాయని చెబుతున్నారు.

రచయిత సెల్ : 99854 11006

ఎం దు కు...?

పడుకునే ముందు కుక్కలు గుండ్రంగా ఎందుకు తిరుగుతాయి?

పడుకునే ముందు కుక్కలు గుండ్రంగా తిరగడం గమనించారా ఎప్పుడైనా? దానికి ఒక కారణం ఉంది. నేలపై పడుకునే ముందు తాము పడుకోబోయే స్థలాన్ని చదును చేసుకునే అలవాటు కుక్కలకు ఉంది. అలా చదును చేసుకోవడం ద్వారా ఆ ప్రదేశాన్ని తమ నిద్రకు సౌకర్యవంతంగా మలుచుకుంటాయి. వీధి కుక్కల నుంచి ఖరీదైన బంగ్లాల్లో పెంచుకునే కుక్కల వరకు అన్ని కుక్కల్లోనూ ఈ లక్షణం ఉంటుంది. వీధి కుక్కలంటే రాయో రప్పో తొలగించుకోవడానికి ఇలా చేస్తుంటాయని మనం అనుకుంటుంటాం... కానీ, పెంపుడు కుక్కలు సైతం పడుకునే ముందు సోఫాల్లో, బెడ్‌పై గుండ్రంగా తిరగడానికి కారణం ఆ సౌఖ్యాలేమీ లేని రోజుల అలవాటును అవి మర్చిపోలేకపోవడమే. జన్యుపరంగా వాటికి సంక్రమించిన అలవాటు అది.

గడియారంలో సమయం గం.10.10 ఎందుకుంటుంది?

కొత్తగా కొనుగోలు చేసే గడియారాలు ఎక్కువగా 10.10 గంటల సమయం చూపిస్తుంటాయి. దీనికి కారణంగా చాలామంది చాలా రకాల కథలు చెప్తుంటారు. అబ్రహాం లింకన్, జాన్ ఎఫ్ కెనడీ వంటి ప్రముఖులు చనిపోయింది సరిగ్గా 10.10 గంటలకు అనీ, అందుకే ఆ సమయానికి గుర్తుగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న గడియారాల్లో ఆ సమయాన్ని సెట్ చేసి ఉంచుతారని పలు కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. వాస్తవానికి ఆయా ప్రముఖులు హత్యకు గురైన సమయం 10.10 గంటలు కాదు. మరి గడియారాల్లో 10.10 గంటలు ఎందుకు సెట్ చేసి పెడతారు? దీనికి కారణం వ్యాపార లబ్ధే తప్ప వేరే ఏమీ కాదు. ఒక గడియారాన్ని తయారు చేసిన కంపెనీ పేరు... గడియారంలోని 12 నెంబరు కింద ఉంటుంది. ఆ నెంబరుకు అటూఇటూ రెండు అంకెల మధ్య ముల్లులను సెట్ చేస్తే కంపెనీ లోగో స్పష్టంగా, అందంగా కనిపిస్తుంది. గడియారంలోని 3, 6, 9 అంకెల మధ్యలో కంపెనీకి సంబంధించిన ఇతర చిన్న చిన్న ప్రకటనలు కనిపించడానికి ఎటువంటి ఆటంకం లేకుండా కూడా ముల్లులను 10, 2 అంకెలపై ఉంచుతారు.

మంచు తెల్లగా ఎందుకుంటుంది?

నీటికి ఏ రంగు లేదు. ఆవిరైన నీరు వాతావరణంలో తేమగా కలిసిపోతుంది. తేమ చల్లబడినపుడు ఘనీభవించి మంచు రూపంలో మనకు తెల్లగా కనిపిస్తుంది. ఏ రంగూ లేని నీరు, ఆవిరై, చల్లబడి మంచుగా రూపాంతరం చెందగానే తెల్లగా ఎందుకు మారుతుందనే ప్రశ్న సహజంగానే మనలో చాలామందికి కలుగుతుంది. దీనికి ఒక గమ్మత్తయిన కారణమే ఉంది. ప్రతి మంచు స్ఫటికం పొరలు పొరలుగా ఉంటుంది. ఈ పొరలపై పడే సూర్యుని వెలుతురు ప్రతిబింబించి మనకు తెలుపు రంగులో కనిపిస్తుంది. దీంతో మంచు కూడా తెల్లగానే కనిపిస్తుంది. మంచు కరిగిపోతూనే క్రమంగా తన రంగుని కూడా కోల్పోతుంది. దీనికి కారణం.. మంచు కరిగిపోయే క్రమంలో స్ఫటికాలపై ఆవరించి ఉన్న పొరలు క్రమంగా విచ్ఛిన్నం కావడమే. పొరలు విచ్ఛిన్నం అయినపుడు సూర్యుడి వెలుతురు ప్రతిబింబ ప్రక్రియ ఆగిపోతుంది. దీంతో మంచు ఉండదు.. తెలుపు రంగూ ఉండదు.

షుగరూ బీపీ స్నేహితులా?

రెండో భాగం

రక్తనాళాల మీద ఒత్తిడి పెరగడానికి ముఖ్యమైన కారణాలు 1. వాటి గోడలకు ఏదన్నా అతుక్కుని వెడల్పు తగ్గడం 2. ఏదైనా పెద్ద వస్తువు నాళానికి అడ్డంపడి దాన్ని పూర్తిగా మూసెయ్యడం 3. శరీర అవసరాన్ని బట్టి హార్మోనుల ద్వారా రక్తనాళాలను సన్నబడేట్లు చెయ్యడం 4. రక్త పరిమాణం పెరగడం 5. ఆహార పదార్థాలు. ఒక్కోదాని గురించి వివరంగా తెలుసుకుందాం.

రక్తనాళాలకు కొలెస్ట్రాల్ అతుక్కోవచ్చు : కొలెస్ట్రాల్ వల్ల గుండె జబ్బు వస్తుందని డాక్టర్లు చెప్తుంటారు. కొలెస్ట్రాల్ నూనె (కొవ్వు) పదార్థం. మీరు వేపుడు కూరలు చేసినప్పుడు పాత్రలకు నూనె అతుక్కుంటుంది. కొలెస్ట్రాల్ మన రక్తనాళాల ద్వారా వివిధ అవయవాలకు చేరుతుంది. పాత్రలకు నూనె అతుక్కున్నట్టే రక్తనాళాలకు కూడా కొలెస్ట్రాల్ అతుక్కుంటుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ఎక్కువయ్యేకొద్దీ ఇలా అతుక్కోవటానికి అవకాశం ఎక్కువవుతుంది. అందువల్ల రక్తంలో కొలెస్ట్రాల్ ఎంత తక్కువగా ఉంటే అంత మంచిది. కానీ దాని అర్థం శరీరంలో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటే మంచిది అని కాదు. కొలెస్ట్రాల్ శరీరానికి చాలా అవసరం. అది తగిన మోతాదులో ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉండగలం. మన శరీరంలో ప్రతి కణం మీదా ఉన్న పొరలో కొలెస్ట్రాల్ ఉండాలి. లేకపోతే ఆ పొరలు మెత్తగా ఉండవు. శరీరం కొయ్యబారిపోయినట్లు అవుతుంది. అంతే కాదు మన ఆహారంలో ఉన్న కొవ్వు పదార్థాలు జీర్ణం కావాలంటే కొలెస్ట్రాల్ అవసరం. కొలెస్ట్రాల్ నుంచి సబ్బు లాంటి పదార్థాలను తయారుచేసి జీర్ణకోశంలోకి పంపుతుంది కాలేయం. ఈ సబ్బు ఆహారంలోని కొవ్వు పదార్థాలను చిన్న చిన్న ముక్కలుగా చేసి సులభంగా జీర్ణం అయ్యేట్లు చేస్తుంది. లైంగికతకూ బిడ్డలు పుట్టడానికీ కారణమైన హార్మోనులు కొలెస్ట్రాల్ నుంచే ఉత్పత్తి అవుతాయి. ఈ కారణాల వల్ల మనం కొలెస్ట్రాల్ లేకుండా బతకలేం. కాబట్టి ఆహారంలో కొలెస్ట్రాల్ ఉండాలి కదా!

ఉండాలి కాని ఎంత ఉండాలి? ఈ ప్రశ్నలకు మనం ఊహించలేని సమాధానం ఏంటంటే మనం కొలెస్ట్రాల్ ఉన్న ఆహారాలు తినాల్సిన అవసరం లేదు. మనం తినే పిండిపదార్థాల నుండి, కొవ్వు పదార్థాల నుండి మన శరీరానికి కావాల్సినంత కొలెస్ట్రాల్‌ను కాలేయమే తయారుచేస్తుంది. సగటున రోజుకు దాదాపు 1500 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ తయారవుతుందని ఒక అంచనా. అయితే ఆహారంలో కొలెస్ట్రాల్ ఉంటే కాలేయం తక్కువ తయారుచేస్తుంది. ఒకవేళ ఎక్కువ ఉంటే దాన్ని మలం ద్వారా విసర్జిస్తుంది.

కొలెస్ట్రాల్‌తో ముఖ్యమైన సమస్య రవాణా సమస్య. కాలేయంలో తయారయ్యే కొలెస్ట్రాల్ అన్ని అవయవాలకూ చేరాలి. ఈ రవాణా రక్తం ద్వారా జరగాలి. రవాణా చెయ్యడానికి కొలెస్ట్రాలును ఒక ప్రోటీనుతో కలిపి మూటకట్టి రక్తంలోకి వదులుతుంది కాలేయం. కొలెస్ట్రాల్ కావాల్సిన అవయవాలు ఈ ప్రోటీన్‌ను గుర్తుపట్టి ఆ మూటలను తీసుకుంటాయి. కాని అవయవాలు ఆ ప్రోటీన్‌ను గుర్తించలేకపోతే (గుర్తుపట్టే అణువుల్లో లోపాలుండడం వల్ల) కొలెస్ట్రాల్ మూటలు రక్తంలో తిరుగుతూ ఉంటాయి. ఈ కొలెస్ట్రాల్నే డాక్టర్లు చెడ్డ కొలెస్ట్రాల్ (ఎల్‌డిఎల్) అంటారు. చెడ్డ కొలెస్ట్రాల్ పెరిగేకొద్దీ ఈ మూటలు రక్తనాళాలకు అతుక్కునే అవకాశం పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల రక్తనాళాలు సన్నబడటానికి ఇదే కారణం.

శరీర కణాలకు అవసరం లేని కొలెస్ట్రాల్, చచ్చిపోయిన కణాలలోని కొలెస్ట్రాల్ రక్తం ద్వారా కాలేయానికి చేరతాయి. ఇలా రక్తం ద్వారా కాలేయానికి చేరే కొలెస్ట్రాల్ను మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డిఎల్) అంటారు. కాలేయం ఈ కొలెస్ట్రాల్ను సబ్బుగా మార్చి ఆహారం జీర్ణం కావడానికి జీర్ణకోశంలోకి పంపిస్తుంది. అక్కడ నుంచి మలంగా విసర్జిస్తుంది.

ఇక్కడ చెడ్డ కొలెస్ట్రాల్ను తగ్గించడానికి, మంచి కొలెస్ట్రాల్ను ఎక్కువ చెయ్యడానికి మనం చెయ్యగలిగిందేమైనా ఉందా? అన్న ప్రశ్న వేసుకోవాలి. చెడ్డ కొలెస్ట్రాల్ మూటలున్నాయే, అవి కొలెస్ట్రాల్నే కాదు, రకరకాల ఇతర కొవ్వు పదార్థాలను కూడా కాలేయం నుంచి అవయవాలకు మోసుకెళ్తాయి. మనం ఇదివరకే కొవ్వు పదార్థాల గురించి మాట్లాడుకున్నాం. ఆహారంలో అవసరానికి మించి ఉన్న పిండి పదార్థాలను శరీరం కొవ్వు పదార్థాలుగా మార్చి కొవ్వు నిల్వలకు పంపుతుందని. అలా పంపేటప్పుడు కొలెస్ట్రాల్ను కూడా ఆ మూటల్లో చేరుస్తుంది. దీన్నే మనం చెడ్డ కొలెస్ట్రాల్ అనేది. అందువల్ల మితిమీరి తినడమనేది మానేస్తే చెడ్డ కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ విషయానికొస్తే వ్యాయామం చెయ్యడం వలనా, బరువు తగ్గడం వలనా, సిగరెట్లు తాగడం మానెయ్యడం వలనా మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది.

రక్తనాళానికి క్లాట్ అడ్డం పడటం : ముల్లు గుచ్చుకుంటేనో, లేక చర్మం డోక్కుపోతేనో రక్తం కారి కొంచెం సేపట్లో గడ్డ కడుతుంది. ఇంకొంచెం సేపట్లో అది ఎండిపోతుంది. శరీరం లోపల మనకు కనపడని రక్తనాళాలకు కూడా అప్పుడప్పుడూ దెబ్బలు తగులుతాయి. ఒక రక్తనాళానికి చెడ్డ కొలెస్ట్రాల్ అతుక్కుందనుకుందాం. అలా అతుక్కున్న కొలెస్ట్రాల్ కొంతకాలం తర్వాత ఊడొచ్చి కొట్టుకుపోవచ్చు. అలా ఊడినప్పుడు రక్తనాళం నుంచి కొన్ని కణాలు దాంతో ఊడిపోవచ్చు. మీరు గోడమీద ఏదైనా బంక అతికించి అది ఎండిపోయిన తర్వాత పీకెయ్యడానికి ప్రయత్నిస్తే బంకతో పాటు గోడమీద ఉన్న సున్నం కూడా (లేక పెయింట్) బంకతో ఊడి వస్తుందే, అలా. రక్తనాళం కణాలు ఊడిపోవడం అంటే దెబ్బ తగలటం లాంటిదే. కణాలు ఊడిన చోట రక్తం కారిపోకుండా అక్కడ రక్తం గడ్డ కడుతుంది. కొంతకాలం తర్వాత ఆ గడ్డ ఊడిపోవచ్చు కూడా. ఇలా ఊడిన చోట కొలెస్ట్రాల్ గానీ, రక్తం గడ్డలు కానీ సన్నటి రక్తనాళాలకు అడ్డం పడ్డాయంటే అవి మూసుకుపోతాయి, ఆ రక్తనాళాల మీద ఆధారపడే అవయవాలు చచ్చిపోతాయి. ఊడిపోకుండా అలాగే ఉన్నంతకాలం కొలెస్ట్రాల్ గానీ రక్తం గడ్డలు గానీ రక్తనాళాల వెడల్పును తగ్గిస్తాయి. బ్లడ్ ప్రెజర్ పెంచుతాయి. అయితే ఇలాంటివి జరగకుండా ఉండడానికి మనం చెయ్యగలిగింది ఏమీ లేదు.

శరీర అవసరాలను బట్టి మన ప్రమేయం లేకుండానే రక్తనాళాల మీద ఒత్తిడి పెరగవచ్చు, తగ్గవచ్చు. ఉదాహరణకి చలికి చర్మానికి రక్తం సరఫరా చేసే నాళాలు సన్నబడతాయి. భయపడినప్పుడు గుండె వేగంగా కొట్టుకుని రక్తనాళాలు సన్నబడతాయి. వ్యాయామం చేసేటప్పుడు కండరాలకు రక్తం సరఫరా చేసే నాళాలు వెడల్పయి చర్మానికి పోయే రక్త నాళాలు సన్నబడతాయి. ఇన్ఫెక్షన్ ఉన్నచోట రక్త నాళాలు వెడల్పవుతాయి, లీక్ అవుతాయి. ఇవన్నీ మన ప్రయత్నం లేకుండానే జరుగుతాయి. కానీ రోజూ వ్యాయామం, ముఖ్యంగా ప్రాణాయామం చెయ్యడం ద్వారా బీపీ తగ్గవచ్చుననడానికి చాలా ఆధారాలున్నాయి.

- ఆరి సీతారామయ్య, ari.sitaramayya@gmail.com

నా ఇష్టం

Raju

వచ్చినప్పుడు ఎంతగ్రాముల ఉంగరాలు. పావుకిలో గాజులు. అరకిలో కాలిపట్టీలు. ఓ కిలో నెక్లెస్‌లు పెట్రా!!


GYM
ఈ జిమ్‌లో చేసేదేం ఉండదు. లిఫ్టు ఎక్కకుండా పైకెళ్లి తిరిగి దిగొస్తే చాలంతే!!
సారీ డార్లింగ్. మా డాడీ మన పెళ్లికి ఒప్పుకోవటం లేదు. నీ అంతస్తు ఎక్కడ. మన అంతస్తు ఎక్కడ? అని తెగ తిడుతున్నాడు!!
దాచుకున్నాం సరే. ఎలా బయట పడాలో చెప్పి చావు!!
ఇలా ఇల్లు కట్టి చావాలా?

సాహస యాత్ర

రాత్రంతా 'కిలిమంజారో' పైకి...

ఆఫ్రికాలో అతి ఎత్తయిన పర్వతం కిలిమంజారో. సముద్రమట్టానికి 19,341 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఆ పర్వతశిఖరం మీద చెక్కతో చేసిన బోర్డు ఒకటుంటుంది. దానిపై 'కంగ్రాచ్యులేషన్స్... యూ ఆర్ నౌ ఎట్ ఆఫ్రికాస్ హయ్యెస్ట్ పాయింట్. వన్ ఆఫ్ వరల్డ్స్ లార్జెస్ట్ వాల్కనోస్' అని రాసున్న పసుపుపచ్చ అక్షరాలు కనిపిస్తాయి. ఆ బోర్డు దగ్గరికి చేరుకోవాలనే కోరిక ప్రపంచవ్యాప్తంగా చాలామంది పర్వతారోహకులకు ఉంటుంది. కానీ అత్యంత క్లిష్టమైన మార్గాల్లో నడుస్తూ, అంత ఎత్తుకు వెళ్లాలంటే ఎంతో సాహసం చేయాలి. ప్రొఫెషనల్ మౌంటెనీర్స్‌కే ముచ్చెమటలు పడతాయి. అలాంటి అనితర సాధ్యమైన ఫీట్‌ను ఇటీవల కొందరు తెలంగాణ విద్యార్థులు సాధించారు. వాళ్లంతా గిరిజన, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులు. చేతిలో చిల్లిగవ్వ లేకున్నా సాహసమే ఊపిరిగా ఖండంతరాలు దాటి వాళ్లు 'కిలిమంజారో'ను ఎలా గెలిచారు? ఆ సాహసయాత్ర విశేషాలే ఇవి...

కార్పొరేట్ స్కూళ్లు పిల్లలను 'భట్టీ' విక్రమార్కులుగా తయారుచేస్తున్నాయి కానీ బాల్యాన్ని తీర్చిదిద్ది భవితకు బాటలు వేసే పాఠాలను మాత్రం వారికి అందించలేకపోతున్నాయి. పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, పరిస్థితులకు అనుగుణంగా స్పందించే గుణాన్ని చిన్నతనంలోనే వారికి అలవాటు చేయాలి. 'సక్సెస్' అంటే కేవలం పరీక్షల్లో ఫస్ట్ రావడమే కాదు... వ్యక్తిత్వవికాసాన్ని పెంపొందించుకోవడం కూడా. కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు విస్మరించిన ఈ 'పాఠాల'ను అందిపుచ్చుకుని ఇటీవల గిరిజన, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు అనేక విజయాలను తమ ఖాతాలో వేసుకున్నాయి. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందేలా అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నాయి. అందులో భాగంగానే ఇటీవల 16 మంది విద్యార్థుల బృందాన్ని ఆఫ్రికాలోని అతి ఎత్తయిన పర్వతం 'కిలిమంజారో'ను అధిరోహించడానికి పంపారు. వారిలో పది మంది మెదక్ జిల్లాకు చెందిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందినవారు కాగా, నలుగురు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు, ఇద్దరు గిరిజన గురుకుల పాఠశాలలకు చెందినవారు. ఆదిలాబాద్ ఆడిషనల్ ఎస్పీ రాధిక, పద్మశ్రీ

మార్గ మధ్యలో ఎనర్జీ బార్స్ తింటూ...

అవార్డు గ్రహీత అనితాదేవి (మణిపూర్), అర్జున అవార్డు గ్రహీత విమలానేగి (నాగపూర్), సహాయకురాలు రాజీ వెంకట్, భువనగిరిలోని రాక్‌లైన్ క్లయింబింగ్ స్కూల్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, అర్జున అవార్డు గ్రహీత శేఖర్‌బాబు కూడా ఈ బృందంలో ఉన్నారు. విశేషమేమిటంటే 16 మంది విద్యార్థుల్లో కేవలం ఇద్దరు మాత్రమే అబ్బాయిలు ఉండటం.

మాలావత్ పూర్ణ

హైదరాబాద్ టు అడిస్ అబాబా ఎయిర్‌పోర్ట్ ...

సాహసయాత్రకు బయలుదేరడానికి కొన్ని నెలల ముందు వీరంతా నల్గొండ జిల్లా భువనగిరిలోని 'రాక్‌లైన్ క్లయింబింగ్ స్కూల్‌లో శిక్షణ పొందారు. ఆగస్టు 8 రాత్రి హైదరాబాద్‌లో రాజీవ్‌గాంధీ విమానాశ్రయం నుంచి వీరి యాత్ర మొదలైంది. "నేను విమానాన్ని దగ్గరి నుంచి చూడటం అదే మొదటిసారి. నాతో పాటు నా ఫ్రెండ్సందరికీ అది కలో నిజమో తెల్వలేదు. విమానం ఎక్కిన తర్వాత మా ఆనందానికి అంతేలేదు. గంటన్నరలో ముంబాయిలోని ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగాం. అక్కడ ఇంకో పెద్ద విమానం (అంతర్జాతీయ) ఎక్కి మరుసటి రోజు పొద్దున ఇథియోపియాలోని అడిస్ అబాబా ఎయిర్‌పోర్టులో అడుగుపెట్టాం" అని ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బాలరాజు కళ్లు పెద్దవి చేసి చెప్పాడు. హ్యాండ్‌బాల్‌లో జాతీయస్థాయి క్రీడాకారుడైన బాలరాజుతో పాటు మహబూబ్‌నగర్ జిల్లా మన్ననూరు గురుకుల పాఠశాల విద్యార్థి ఎన్.కృష్ణ కూడా 'కిలిమంజారో' అధిరోహించిన బృందంలో ఉన్నాడు. ఈ టీమ్‌లో వీరిద్దరు మాత్రమే అబ్బాయిలు.

మాలావత్ పూర్ణ 'ది లీడర్' ...

టాంజానియాలోని మోషీలో ఉన్న జీబ్రా హోటల్‌లో ఆ రోజు విశ్రాంతి తీసుకున్న తర్వాత అక్కడికి సమీపంలోని నేషనల్ పార్క్‌లోని బేస్‌క్యాంపు నుంచి 'కిలిమంజారో' ట్రెక్కింగ్ మొదలయ్యింది. "కిలిమంజారో పర్వతం మీదకు వెళ్లడానికి 7 దారులుంటాయి. మేము 'మచామీ' అనే మార్గం నుంచి బయలుదేరాం. ప్రత్యేకమైన దుస్తులు ధరించి, వాటర్‌బాటిళ్లు, లంచ్‌బాక్స్, ఇతర దుస్తులున్న బ్యాగును వీపుపై మోసుకుంటూ ముందుకు సాగాం. అక్కడి రెయిన్ ఫారెస్ట్‌లో చాలా కోతులున్నాయి. ఆరుగంటల నడక అనంతరం రెండవ బేస్‌క్యాంపును చేరాం" అని విద్యార్థుల బృందానికి నాయకత్వం వహించిన మాలావత్ పూర్ణ చెప్పింది. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా తాడ్వాయిలోని గురుకుల కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న పూర్ణకు గతంలో 'ఎవరెస్ట్' అధిరోహించిన అనుభవం ఉంది. వీరందరికీ అక్కడి గైడ్స్ స్టీఫెన్, భూజా సహకరించారు. పిల్లలంతా క్రమశిక్షణతో పర్వతాన్ని ఎక్కుతూనే మార్గమధ్యలో లంచ్‌బాక్స్ తినేశారు. "లంచ్‌బాక్స్‌లో ఒక అరటిపండు, ఆరెంజ్, మ్యాంగోజ్యూస్, ఒక చికెన్‌లెగ్ పీస్, నాలుగు బిస్కెట్స్ మాత్రమే ఉంటాయి. వాటితోనే కడుపు నింపుకోవాలి. అయితే రోజుకు మూడు లీటర్ల నీళ్లు మాత్రం తప్పకుండా తాగాలి. ఎక్కువ మాట్లాడితే ఎనర్జీ లాస్ అవుతుందని చెప్పేవారు" అని నల్గొండ జిల్లా డిండికి చెందిన మౌనిక గుర్తుచేసుకుంది. గైడ్స్ పిల్లల్ని ఉత్సాహపరిచేందుకు స్థానిక భాషలో పాటలు పాడతారు. ఆ పాటల్ని బాగా ఎంజాయ్‌చేసేవాళ్లమని విద్యార్థులు చెప్పారు. వాళ్లు రెగ్యులర్‌గా మాట్లాడే కొన్ని పదాలు కూడా ఈ పిల్లలకు వచ్చేశాయి. కులుకులు అంటే తిను తిను అని, జంబు అంటే హాయ్ చెప్పడమని, కాకా అంటే అన్నయ్య అని, మంబు అంటే బాగున్నాం అని... ఇలా కొన్ని పదాలను వారు గుర్తుచేసుకున్నారు.

ఎయిర్‌పోర్ట్‌లో గ్రాండ్ వెల్‌కమ్...

రాత్రంతా నడిచాం ...

ఈ సాహసయాత్రలో అత్యంత క్లిష్టమైనది నాలుగో బేస్‌క్యాంపును చేరడం. పర్వతశిఖరం వైపు వెళ్తున్న కొద్దీ శ్వాస ఆడదు. మార్గం చిన్నదవుతుంది. దీనికితోడు రాత్రంతా నడిస్తేగానీ శిఖరాన్ని చేరుకోలేరు. "నాలుగో రోజు ప్రయాణం చాలా కష్టంగా ఉంటుందని గైడ్స్ ముందే చెప్పారు. రాత్రి కూడా ట్రెక్కింగ్ ఉంటుందన్నారు. మూడో బేస్ క్యాంప్ చేరుకుని విశ్రాంతి తీసుకుంటున్న మమ్మల్ని రాత్రి 11 గంటలకే నిద్రలేపి ట్రెక్కింగ్‌కి సిద్ధం చేశారు. ఎనర్జీ చాక్లెట్స్ (స్నిక్కర్స్) ఇచ్చారు. వాటిని తింటూ ముందుకు వెళ్లాం. ఆ రాత్రంతా టార్చిలైట్ల వెలుగులో పెద్ద బండరాయిని ఎక్కుతూనే ఉన్నాం. ఆగస్టు 14 ఉదయం 9 గంటలకు శిఖరాన్ని (సమ్మిట్) చేరుకునేసరికి మా ఎనర్జీ మొత్తం అయిపోయింది. రాత్రంతా నిద్రలేకపోవడంతో అందరం అలసిపోయాం. అక్కడున్న చెక్కబోర్డు మీద 'కంగ్రాచ్యులేషన్...' అనే అక్షరాలు కనిపిస్తున్నాయి కానీ మా అడుగులు ముందుకు పడటం లేదు. తేరుకోవడానికి చాలా సమయం పట్టింది. ఆ తర్వాత కిలిమంజారోను ఎక్కేశాం అనే సంతోషం మమ్మల్ని ఊపేసింది. అక్కడే మన జాతీయజెండాను ఎగరేసి జాతీయగీతాన్ని ఆలపించాం. ఆ తర్వాత తెలంగాణ బ్యానర్, అంబేద్కర్ పోస్టర్‌ను ప్రదర్శిస్తూ ఫోటోలు దిగాం. పూర్ణపై బాలీవుడ్ వాళ్లు తీసిన బయోపిక్ సినిమా 'పూర్ణ... కరేజ్ హాజ్ నో లిమిట్' పోస్టర్‌ను కూడా ఆమె ప్రదర్శించింది" అని బాలరాజు చెప్పాడు.

కిలిమంజారోపై అరగంట గడిపిన తర్వాత పిల్లలంతా రెట్టించిన హుషారుతో కిందికి దిగారు. కేవలం ఒక్కరోజులోనే కింద ఉన్న బేస్‌క్యాంప్‌కు చేరుకున్నారు. "తిండికి ఇబ్బంది పడుతున్నామని రెండుసార్లు మా కోసం రాధికా మేడమ్ పచ్చిపులుసు, వంకాయ కూర చేసింది. అయితే మా దృష్టంతా కిలిమంజారో ఎక్కడం మీదే ఉండటంతో అలాంటి ఇబ్బందులు పెద్ద సమస్యగా అనిపించలేదు" అని వారన్నారు.

ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఎవరికీ తీసిపోరని, వారిని 'ఐకాన్'లుగా తయారుచేస్తే వారి స్ఫూర్తితో మిగతా పిల్లలు ముందుకు సాగుతారని, అలాంటి సాహసాలు చేసే పిల్లల వెనుక ప్రభుత్వం ఉంటుందనే సందేశాన్ని తల్లిదండ్రులకు పంపడమే ఈ సాహసయాత్ర ముఖ్యోద్దేశం. అందుకే తెలంగాణ గురుకుల పాఠశాలల కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, మెదక్ జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రాస్‌లు ఈ బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పిల్లల్లో దాగిఉన్న టాలెంట్‌ను బయటకు తీసి, వారిని భవిష్యత్తులో ఒలింపియన్లుగా తయారుచేసేందుకు హైదరాబాద్‌లోని షేక్‌పేటలో అత్యాధునిక వసతులతో 'స్పోర్ట్స్ కాంప్లెక్స్'ను కూడా నిర్మాణం చేస్తున్నట్లు ప్రవీణ్‌కుమార్ చెప్పారు. ఈ పదహారు మంది పేద విద్యార్థుల సాహసం పిల్లలకే కాదు పెద్దలకు కూడా స్ఫూర్తినిచ్చాయనడంలో సందేహం లేదు.

- సి.ఎస్

వేగంగా... వినూత్నంగా..

ఫైన్ లైఫ్ స్పైస్ రాక్

(fine life spice rack)

వంట గదిలో పోపుల పెట్టెకు ప్రత్యేక స్థానం ఉంటుంది. అయితే కాస్త అజాగ్రత్తగా ఉంటే దినుసులు ఒకదాంట్లో ఒకటి కలిసిపోతూ ఉంటాయి. పైగా అన్ని పోపు పెట్టెలూ ఒకేలా ఉంటాయి. ఈ 'ఫైన్ లైఫ్ స్పైస్ రాక్' చూడడానికి భిన్నంగా ఉండడమే కాక ఒక గిన్నెలోని పోపుదినుసులు మరొక దాంట్లో కలిసే అవకాశం ఉండదు. కీచైన్స్ స్టాండ్‌లా వినూత్నంగా డిజైన్ చేసిన ఈ రాక్ నేటి గృహిణులకు ఎంతగానో నచ్చుతుంది. అంతేకాకుండా కావల్సిన మోతాదులో దినుసులను వాడుకొనేందుకు వీలుగా డబ్బాలకు మూతలతో పాటు చిన్న రంధ్రం కూడా ఇచ్చారు.

కిచెన్ ఎగ్ కుక్కర్

(kitchen egg cooker)

కోడిగుడ్లు మంచి పౌష్టికాహారం. ప్రతిరోజూ గుడ్డు తినాలని డాక్టర్లు చెబుతుంటారు. గుడ్లతో ఎన్ని రకాల వెరైటీలు చేసుకున్నా సరిగ్గా ఉడకబెట్టిన గుడ్డులోనే పూర్తి స్థాయిలో పోషకాలు లభిస్తాయని చెపుతారు. గుడ్లు ఉడకబెట్టేటప్పుడు పెంకు పగిలిపోయి సొన బయటికి వచ్చేస్తుంటుంది. దీనివల్ల పోషకాలు లోపించడమే కాక చూడడానికి కూడా అంత బాగోవు. ఈ 'కిచెన్ ఎగ్ కుక్కర్'లో గుడ్లను ఉడకబెడితే పగలవు. అంతేకాకుండా ఆవిరికి ఉడకబెట్టడం వల్ల పోషకాలు కూడా లోపించవు.

సిలికాన్ ఫిల్టర్ పాస్తా బాస్కెట్

(silikon filter pasta basket)

ఇంట్లో చిన్న చిన్న పార్టీలు ఏర్పాటుచేసినప్పుడు మూడు నాలుగు రకాల వెరైటీలను చేస్తుంటాం. అయితే వాటిల్లో వాడే కూరగాయలను వేరువేరుగా ఉడకబెట్టేందుకు చాలా సమయం, ఇంధనం రెండూ ఖర్చవుతాయి. ఈ 'సిలికాన్ ఫిల్టర్ పాస్తా బాస్కెట్' ఉంటే ఒకేసారి ఒకే గిన్నెలో మూడు వెరైటీలను ఉడికించవచ్చు. కేవలం కూరగాయలను మాత్రమే కాకుండా పాస్తా, నూడిల్స్ లాంటి వాటిని కూడా వేరువేరుగా ఉడికించేందుకు ఇది ఉపయోగపడుతుంది.

ఎయిర్‌టైట్ కంటెయినర్ ఫర్ ఫ్లోర్

(airtight container for flour)

పిండి వస్తువులను ప్లాస్టిక్ డబ్బాలలో, స్టీల్ డబ్బాలలో పోసి నిల్వచేస్తుంటాం. అయితే లోపలికి గాలి చేరితే మొత్తం చెడిపోతాయి. వెంటనే పురుగు పట్టేస్తుంది. ఈ 'ఎయిర్‌టైట్ కంటెయినర్ ఫర్ ఫ్లోర్'ను పిండి వస్తువులను ఎక్కువ రోజులు నిల్వ చేసేందుకే ప్రత్యేకంగా రూపొందించారు. దీన్ని సిలికాన్‌తో తయారుచేయడం వల్ల తేమను దరిచేరనివ్వదు. దీని లోపలి మూత పిండి తీసేటప్పుడు కింద పడకుండా కాపాడుతుంది. అంతేకాకుండా దీనికి ఉన్న గుర్తులు డబ్బాలో పిండి ఎంత మోతాదులో ఉందో తెలియజేస్తాయి.

- ఈ వస్తువులను వాటి పేరుతో నెట్‌లో సెర్చ్ చేసి, వివిధ ఆన్‌లైన్ సంస్థల ద్వారా కొనుగోలు చేయవచ్చు.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో
థైరాయిడ్ సమస్యలకు సరైన పరిష్కారం

డా. శ్రీకాంత్ మోర్లావర్
CMD
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్

మానవ శరీరంలోని అతి ముఖ్యమైన గ్రంథులలో థైరాయిడ్ గ్రంథి ఒకటి. ఈ గ్రంథి నుండి విడుదలయ్యే హార్మోన్‌ల ప్రభావం, శరీరంలోని అన్ని జీవక్రియలపై ఉంటుంది. అందువలన ఏ కారణం చేతనైనా ఈ హార్మోన్‌ల అసమతుల్యత గనక ఏర్పడటం జరిగితే, అలాంటి పరిస్థితి తీవ్రమైన సమస్యగా పరిణమిస్తుంది. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆధునికతతో పాటు, మారుతున్న మానవుని జీవన విధానం, ఆహారపు అలవాట్లు, అధిక మానసిక ఒత్తిడికి గురి కావడం మరియు వ్యాయామం లోపించడం వంటి అంశాల ప్రభావం థైరాయిడ్ గ్రంథిపై ఎక్కువగా ఉండటం వలన, చాలా మంది థైరాయిడ్ సమస్యలకు గురి కావడం జరుగుతుంది.

థైరాయిడ్ గ్రంథి, మెడ ముందు భాగంలో - కంఠానికి దగ్గరగా సీతాకోకచిలుక రెక్కల ఆకారంలో శ్వాసనాళానికి ఇరుప్రక్కలా ఉంటుంది. మెదడులోని హైపోథలామస్ నుండి విడుదలయ్యే TRH (Thyrotropin–Releasing Hormone) సంకేతంతో, పిట్యుటరీ గ్రంథి, మన శరీరంలోని థైరాయిడ్ హార్మోన్‌ల స్థాయిలను గుర్తించి, TSH (Thyroid Stimulating Hormone)ను విడుదల చేస్తుంది. ఈ TSH వలన థైరాయిడ్ గ్రంథి ఉత్తేజితమై T3, T4 హార్మోన్‌లను ఉత్పత్తి చేసి, మన రక్తప్రవాహంలోకి పంపుతుంది. ఇలా రక్తప్రవాహంలో కలిసిన T3, T4 హార్మోన్‌లు, శరీరంలోని అన్ని కణజాలాలకు చేరుకుని, మన శరీరంలో జరిగే వివిధ జీవక్రియలైన గుండె కొట్టుకోవడం, నాడీమండల వ్యవస్థ, జీర్ణక్రియ, మానసిక మరియు శారీరక ఎదుగుదలలు, బేసల్ మెటబాలిక్ రేట్ మరియు సంతానోత్పత్తి వ్యవస్థ వంటి అన్ని ప్రక్రియలపై వాటి ప్రభావం చూపుతాయి. ఇలా నిరంతరం మన శరీరంలో థైరాయిడ్ హార్మోన్‌లను తగిన స్థాయిలో ఉంచే హైపోథలామస్, పిట్యుటరీ, థైరాయిడ్ హార్మోన్‌ల వ్యవస్థ విఫలమైనప్పుడు, హార్మోన్‌ల అసమతుల్యత ఏర్పడి, ఇవి ఎక్కువగా లేదా తక్కువగా ఉత్పత్తి కావడం ఒక ఖచ్చితమైన సమస్యగా పరిణమించి, హైపర్‌థైరాయిడిజం లేదా హైపోథైరాయిడిజం మరియు గాయిటర్ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

(1) హైపోథైరాయిడిజం: శరీరంలో థైరాయిడ్ హార్మోన్‌లు తక్కువ మోతాదులో ఉత్పత్తి కావడాన్ని హైపోథైరాయిడిజం అంటారు. ఇది సాధారణంగా ఎక్కువ మందిలో కనిపిస్తుంది. ఏ వయస్సు వారిలోనైనా ఇది ఏర్పడవచ్చు. ముఖ్యంగా చిన్నపిల్లలలో మరియు స్త్రీలలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. **లక్షణాలు: చిన్నపిల్లలలో:** బుద్ధిమాంద్యం, ఎదుగుదల లోపం, జ్ఞాపకశక్తి లేకపోవడం, మలబద్ధకం, చురుకుదనం కోల్పోవడం, వయస్సుకు మించి లావుగా ఉండటం, **యుక్తవయస్సు వారిలో:** ఒంట్లో నీరు చేరి బరువు పెరగడం, BMR తగ్గిపోవడం, రజస్వల ఆలస్యం కావడం, ఋతుచక్ర సమస్యలు తలెత్తడం, నెలసరి సరిగ్గా రాకపోవటం, నెలసరిలో అధిక లేదా అల్ప రక్తస్రావం అవడం, సంతానలేమి లోపాలకు గురికావటం, చర్మం పొడిబారడం, జుట్టు రాలిపోవటం, బద్ధకంగా ఉండటం, చలికి తట్టుకోలేకపోవడం, అర్టికేరియా వంటి చర్మసంబంధిత వ్యాధులు తలెత్తడం వంటి లక్షణాలతో 'హైపోథైరాయిడిజం'ను సులువుగా గుర్తించవచ్చు.

(2) హైపర్‌థైరాయిడిజం: థైరాయిడ్ గ్రంథి ఎక్కువ మోతాదులో థైరాక్సిన్ (T4) హార్మోన్‌ను విడుదల చేయడం వలన ఈ సమస్య ఏర్పడుతుంది. **లక్షణాలు:** ఆహారం సరైన మోతాదులో తీసుకున్నా కూడా శరీర బరువు తగ్గటం, నిద్రలేమి, గుండెదడ, అధిక రక్తపోటు, చర్మపు ఉష్ణోగ్రత పెరగడం, చెమటలు పట్టడం, విరేచనాలు కావడం, చేతులు వణకడం, నీరసంగా ఉండటం, నెలసరి త్వరగా రావడం, ఋతుచక్రములో అధిక రక్తస్రావం కావడం వంటి లక్షణాలను గమనించవచ్చు.

(3) గాయిటర్: థైరాయిడ్ గ్రంథి వాపునకు గురి కావడాన్ని 'గాయిటర్' అంటారు. కొన్ని సందర్భాలలో థైరాయిడ్ గ్రంథి సహజ పరిమాణం కన్నా - రెండింతలు పెరిగి, స్వరపేటికపైన ఒత్తిడి కలిగి, స్వరంలో మార్పు వస్తుంది. గాయిటర్‌లో థైరాయిడ్ హార్మోన్‌లు (T3, T4) సాధారణ స్థాయిలో ఉన్నప్పటికీ గాయిటర్ లేనట్లుగా నిర్ధారించలేము. **కారణాలు:** ఈ గాయిటర్ వ్యాధి తలెత్తటానికి గల ముఖ్య కారణం 'అయోడిన్' అనే మూలకం యొక్క లోపం ఏర్పడటం. **లక్షణాలు:** గొంతు క్రింద వాపు వచ్చి మ్రింగడానికి కష్టంగా ఉండటం, స్వరంలో మార్పులు రావటం, కనుగుడ్లు బయటకు పొడుచుకు వచ్చినట్లుగా కనిపించటం వంటి లక్షణాలను గమనించవచ్చు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు: థైరాయిడ్ ప్రొఫైల్ - T3, T4, TSH, యాంటీ థైరాయిడ్ యాంటీ బాడీస్, USG ఆఫ్ థైరాయిడ్ గ్లాండ్, గొంతు యొక్క సి.టి. స్కాన్ వంటి పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స: థైరాయిడ్ సమస్యలకు తాము తీసుకుంటున్న మందులు కేవలం హార్మోన్ సప్లిమెంట్‌లు మాత్రమేనన్న సంగతి చాలా మందికి తెలియదు. దీంతో వారు ఈ సమస్యకు జీవితకాలం మందులు వాడటం తప్ప వేరే మార్గం లేదని అనుకుంటారు. కానీ హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో మాత్రమే అందించబడే జెనెటిక్ కాన్స్‌టిట్యూషనల్ చికిత్సా విధానంలో, రోగి యొక్క మానసిక మరియు శారీరక లక్షణాలపై పూర్తిగా అధ్యయనం జరిపి, ఆ రోగి వ్యక్తీకరణ మేరకు, ఆ వ్యక్తికి సరిపడిన ఔషధాలతో చికిత్స చేయడం ద్వారా, హార్మోన్‌ల అసమతుల్యతలను సరిచేసి, జీవితకాలం మందులు వాడే అవసరం లేకుండా ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయడం జరుగుతుంది.

ఉచిత కన్సల్టేషన్ 955 000 1188 / 99

www.homeocare.in

Advt

పుర్రె పూలు

అమ్మో.. ఏంటి మనిషి పుర్రెలను ఇలా కొమ్మకు వేలాడేశారు... అనుకుంటున్నారా! నిజానికి అవి కపాలాలు కావు. ఒక రకం పూలు. వీటి పేరు స్నాప్‌డ్రాగన్(snapdragon). యూరప్, అమెరికా ఖండాలలో కనిపించే ఈ పూలు చూడడానికి అచ్చం మనిషి పుర్రెను పోలి ఉండడంతో 'డ్రాగన్ పూలు' అని కూడా పిలుస్తుంటారు. ఈ పూలకు ఎన్నో అద్భుత శక్తులు ఉండేవని, వీటిని పెంచుకోవడం వల్ల చెడుదృష్టి నుంచి, దుష్టశక్తుల నుంచి రక్షణ పొందవచ్చని ప్రాచీనులు నమ్మేవారు. అంతేకాక వీటిని తింటే ఎక్కువ కాలం యవ్వనంతో ఉండవచ్చని కూడా విశ్వసించేవాళ్లు.

రంగులు వేయండి

బేతాళ ప్రశ్న

రమేష్ ఎంతో కష్టపడి ఒక అమ్మాయి ఫోన్‌నెంబర్ తెలుసుకున్నాడు. మెసేజ్ చేసి ఆమె పేరు తెలుసుకోవాలని ప్రయత్నించాడు. తన గురించి చెప్పి 'నీ పేరేంటి?' అని మెసేజ్ చేశాడు. దానికి ఆ అమ్మాయి నా పేరు "7(1)7(3)4(3)9(3)2(1)" అని ఫోన్ ద్వారా మెసేజ్ పంపించింది.

అందులో ఉన్న ఆ అమ్మాయి పేరేంటో తెలుసుకునేందుకు రమేష్ చాలా కష్టపడుతున్నాడు. మరి మీరయినా అతనికి సహాయం చేయండి.

సమాధానం వచ్చేవారం!

మీ దగ్గర ఇలాంటి మెదడుకు మేతవేసే ప్రశ్నలు, బేతాళ ప్రశ్నలు ఉంటే సమాధానంతో పాటు మా ఈమెయిల్ అడ్రసు sunday.aj@gmail.com కు పంపించగలరు.

నా బొమ్మ

కుడిపుడి ఐశ్వర్య

యు.కె.జి,
ఎల్.ఆర్.కిషోర్ హై స్కూల్, కార్మికనగర్,
హైదరాబాద్.

మీకు తెలుసా!

- మొసళ్లు నాలుకను బయట పెట్టలేవు.
- ఐస్‌క్రీమ్‌ను కనిపెట్టింది చైనీయులు.
- 'స్కూల్' అనే పదానికి మూలం గ్రీకు భాష నుంచి వచ్చింది. దానికి 'మొదటిసారి' అని అర్థం.
- 100 ఏళ్లు దాటి బతికున్న వారిలో 80 శాతం మంది ఆడవారే.
- పెంగ్విన్లు రెండు మీటర్ల ఎత్తుదాకా దూకగలవు.

పంతులమ్మ రోబో

చిన్న పిల్లలకు చదువు చెప్పాలంటే చాలా సహనం కావాలి. అడిగిన ప్రశ్ననే మళ్లీమళ్లీ అడిగి తెగ విసిగించేస్తారు. అలా విసుగు రాకుండా ఉండాలంటే పాఠాలు చెప్పడంతో పాటు మరెన్నో జిమ్మిక్కులు చేయాల్సి ఉంటుంది. ఆ పనినే చేస్తుంది ఈ రోబో పంతులమ్మ. ప్లేస్కూల్ ఆల్ఫీ (Playskool Alphie) అని పిలవబడే ఈ గాడ్జెట్ పిల్లలకు లెక్కలు, రీజనింగ్, ఇంగ్లీషు స్పెల్లింగ్స్ నేర్పడంతో పాటు పాటలు, గేయాలు కూడా పాడి వారిలో చదువుపైన ఉత్సాహం కలిగిస్తుంది.

దారి కనుక్కోండి



చుక్కలు కలపండి



హరివిల్లు కొండలు

కొండలపై ఎవరో పెయింటింగ్ వేసినట్టుగా ఉంది కదూ ఈ చిత్రం... చైనాలోని జాంగె డాన్సియా ల్యాండ్‌ఫామ్ జియలాజికల్ పార్క్ (Zhangye Danxia Landform Geological Park)లోనిది ఈ దృశ్యం. భౌగోళిక అద్భుతంగా భావించే ఈ కొండలను 'రెయిన్‌బో మౌంటెన్స్' అంటారు. 2009లో ఈ కొండలను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించింది. హిమాలయాల కంటే ఇవి చాలా ప్రాచీనమైనవని, భూశిలల పొరల్లో జరిగిన రసాయనిక చర్యల వల్ల ఈ రంగులు ఏర్పడి ఉండవచ్చని భౌగోళిక శాస్త్రవేత్తల అంచనా.

బెరేలీ అన్నే... ఆస్ట్రేలియావాసి. పుట్టపర్తి సాయిబాబాకు అమిత భక్తురాలు. 75 ఏళ్ల వయసులో కూడా అన్నే తరచూ పుట్టపర్తికి వెళ్లి నెలల తరబడి ఆశ్రమంలో ధ్యానం చేస్తూ గడిపేది. కానీ ఈసారి మాత్రం ఆమె అదృశ్యమైంది. ఎక్కువ దూరం ఒంటరిగా వెళ్లలేని స్థితిలో ఉన్న అన్నే అదృశ్యం కావడం స్థానికంగా సంచలనం సృష్టించింది. అన్నే అదృశ్యం వార్తను అన్ని పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి.

ఆస్ట్రేలియన్ రాయబార కార్యాలయం ఈ విషయంపై వెంటనే స్పందించి అన్నే ఎక్కడున్నా వెతికి ఆమెను క్షేమంగా తమ దేశం పంపించాలని భారత ప్రభుత్వాన్ని కోరింది. అన్నే కుమార్తె ట్రేసీ ఆస్ట్రేలియాలో ప్రముఖ రచయిత్రి కావడంతో ఆమె స్వస్థలమైన సిడ్నీలోనూ అన్నే ఇండియాలో అదృశ్యమైందన్న వార్తాకథనాలు ప్రముఖంగా వచ్చాయి. వృద్ధురాలైన విదేశీయురాలు కన్పించకుండా పోయిన విషయాన్ని కేంద్రం కూడా సీరియస్‌గా తీసుకుంది. దాంతో ఆంధ్రప్రదేశ్ పోలీసులపై ఒత్తిడి పెరిగింది. అనంతపురం జిల్లా ఎస్పీ రాజశేఖర్ బాబు అన్నే అదృశ్యం కేసు మిస్టరీ తేల్చడానికి పుట్టపర్తి డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

•••

ఆసీస్ బామ్మ అదృశ్యం

పుట్టపర్తి పోలీసు స్టేషన్...

డీఎస్పీ శ్రీనివాస్ అన్నే కేసు ఫైల్ ఓపెన్ చేసి చదవడం ప్రారంభించారు.

సిడ్నీ నుంచి 2014 జూలై 22వ తేదీన బయల్దేరిన అన్నే 23వ తేదీన పుట్టపర్తి చేరుకుంది. అదే రోజు ఆశ్రమానికి సంబంధించిన వసతిగృహంలో గది అద్దెకు తీసుకుంది. అప్పట్నించి ప్రతిరోజూ పగలంతా ధ్యానం చేసుకుంటూ అన్నదానం సమయంలో భక్తులకు మంచినీరు అందిస్తూ గడిపేది. సుమారు 22 రోజుల పాటు అంటే ఆగస్టు 14వ తేదీ వరకు అన్నే వసతిగృహంలోనే ఉంది. ఆ తర్వాత ఆశ్రమం బయట అపార్ట్‌మెంట్లోకి మారాలనుకుంది. ఒక అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ అద్దెకు ఉందని తెలుసుకుని, వాచ్‌మ్యాన్ అడిగిన 30వేల రూపాయల అడ్వాన్స్ ఇచ్చి సామాన్లు మార్పించుకుంది. ప్రతిరోజూ అక్కడి నుంచే బాబా ఆశ్రమానికి వెళ్లేది.

ఆగస్టు 28వ తేదీ రాత్రి అన్నే సిడ్నిలోని తన కుమార్తెకు ఫోన్ చేసి మాట్లాడింది.

అన్నే మధ్య మధ్యలో చుట్టుపక్కల పుణ్యక్షేత్రాలకు కూడా వెళ్లేది కాబట్టి ఆమె ఫోన్ చేసినప్పుడే కుటుంబసభ్యులు మాట్లాడేవారు.

అన్నే స్నేహితురాలు సుశ్రుత్ అక్టోబర్‌లో భారతదేశానికి వచ్చింది. ఆమె తన ఫ్రెండ్‌ను కలవాలనుకుంది. అన్నే ఫోన్‌కు ఎన్నిసార్లు రింగ్ ఇచ్చినా 'నాట్ రీచబుల్' అని వస్తోంది. అనుమానమొచ్చి సిడ్నీలో అన్నే కుమార్తె ట్రేసీకి ఫోన్ చేసింది సుశ్రుత్.

"ట్రేసీ... మీ అమ్మ ఫోన్ కలవడం లేదు. తిరిగి ఆస్ట్రేలియాకు వచ్చిందా ఏంటి?"

"లేదాంటీ... అమ్మ మాతో కూడా మాట్లాడి చాలా రోజులైంది. పుట్టపర్తిలో ఒక ఫ్లాట్‌లో అద్దెకు ఉంటున్నానని చెప్పింది"

"అలాగా... ఆ అపార్ట్‌మెంట్ పేరు చెప్పగలవా?"

"ఏమో... తెలియదాంటీ..."

"సరే... నేను ట్రై చేస్తాలే...'

రెండు రోజుల పాటు పుట్టపర్తిలోనే ఎంక్వయిరీ చేసిన సుశ్రుత్ ఎందుకైనా మంచిదని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

" చుట్టుపక్కల దేవాలయాలకు వెళ్లొస్తుందంటున్నారు కాబట్టి

వెయిట్ చేద్దాం" అన్నారు ఎస్సై.

ఈ లోపు ట్రేసీ ఆస్ట్రేలియా రాయబార కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. అక్కడి నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. వివరాలను చదవడం ముగించిన డీఎస్పీ శ్రీనివాస్ "ఇప్పుడు ఎక్కడి నుంచి దర్యాప్తు ప్రారంభిద్దాం" అంటూ తన ముందు కూర్చున్న పోలీసుల వైపు చూశారు.

"అన్నే ఇక్కడి నుంచే సిడ్నీకి ఫోన్ చేసింది కాబట్టి సెల్‌ఫోన్ టవర్ లోకేషన్లు పరిశీలించండి. బెంగళూరు, కేరళ పోలీసులకు సమాచారం తెలియచేయండి. ఆశ్రమంలో సిసి కెమెరా ఫుటేజ్ పరిశీలించండి" అంటూ కింది స్థాయి సిబ్బందికి సూచనలు ఇచ్చారు శ్రీనివాస్.

•••

అన్నే సెల్‌ఫోన్ టవర్ లోకేషన్ ఆగస్టు 29వ తేదీ వరకు పుట్టపర్తి చూపించింది. ఆ తర్వాత ఫోన్ టవర్ లోకేషన్ కేరళ, బెంగళూరు చూపించింది.

అన్నే కన్పించటం లేదని పోస్టర్లు వేయించారు పోలీసులు. రోజులు గడుస్తున్నాయి. అన్నే ఆచూకీ ఏ మాత్రం తెలియలేదు. ఆమె ఏ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు దిగిందో కూడా తెలియలేదు. పోలీసు బృందాలు అపార్ట్‌మెంట్లలో ఆరా తీస్తూనే ఉన్నారు.

అన్నే మిస్సింగ్ కేసు నమోదై రెండు వారాలైన తర్వాత క్రైం పోలీసులకు ఒక కీలక సమాచారం అందింది. ఒక అపార్ట్‌మెంట్ వాచ్‌మ్యాన్ ప్రవర్తన అనుమానాస్పదంగా ఉందని, అన్నే మిస్సింగ్ కేసు నమోదైనప్పటి నుంచి రెగ్యులర్‌గా తాగేదాన్ని కన్నా ఎక్కువ మద్యం తాగుతున్నాడని, పోలీసులు కనిపిస్తే చాలు భయపడుతున్నాడని వైన్‌షాప్‌లో పనిచేసే ఒక వర్కర్

అన్నే స్నేహితురాలు సుశ్రుత్ అక్టోబర్‌లో భారతదేశానికి వచ్చింది. ఆమె తన ఫ్రెండ్‌ను కలవాలనుకుంది. అన్నే ఫోన్‌కు ఎన్నిసార్లు రింగ్ ఇచ్చినా 'నాట్ రీచబుల్' అని వస్తోంది. అనుమానమొచ్చి సిడ్నీలో అన్నే కుమార్తె ట్రేసీకి ఫోన్ చేసింది సుశ్రుత్.

"ట్రేసీ... మీ అమ్మ ఫోన్ కలవడం లేదు. తిరిగి ఆస్ట్రేలియాకు వచ్చిందా ఏంటి?"

ద్వారా క్రైం పోలీసులకు సమాచారం అందింది.

అంతే... ఆ వాచ్‌మ్యాన్ మీద నిఘా పెట్టారు. తనను పోలీసులు గమనిస్తున్నారని తెలిసి ఆ వాచ్‌మ్యాన్ రెండు రోజుల తర్వాత పుట్టపర్తి పోలీసుస్టేషన్‌కు స్వయంగా వెళ్లాడు.

"సార్... నేను సాయిగౌరీ అపార్ట్‌మెంట్స్‌లో వాచ్‌మ్యాన్‌గా పనిచేస్తున్నాను. నా పేరు నంజర్లగారి భగవంతుడు. నాది తలమర్ల గ్రామం. మా అపార్ట్‌మెంట్స్‌లోని ఒక ఫ్లాట్ యజమాని వేరే చోట ఉండటంతో అది ఖాళీగా ఉంటే నేనే అద్దెకు ఇస్తుంటా. నెల రోజుల క్రితం ఒక విదేశీయురాలు వచ్చి ఫ్లాట్ అద్దెకు తీసుకుంది. వారం రోజులు ఫ్లాట్‌లో ఉండి ఆ తర్వాత ఎక్కడికో వెళ్లింది. అద్దె కూడా ఇవ్వలేదు. నెల దాటడంతో ఎందుకైనా మంచిదని ఫిర్యాదు చేస్తున్నాను" అని పోలీసులకు తెలిపాడు భగవంతుడు.

అప్పటికే తాము గాలిస్తున్న అన్నే ఫోటోను భగవంతుడికి చూపించారు పోలీసులు.

"అవున్సార్ ఈమే..." అన్నాడు భగవంతుడు.

అతన్ని తీసుకుని సాయిగౌరీ అపార్ట్‌మెంట్స్‌కు వెళ్లారు పోలీసులు.

అన్నే అద్దెకు తీసుకున్న 304 ఫ్లాట్ తాళం తెరిచి క్లూస్‌టీమ్‌తో పాటు లోపలికి వెళ్లారు పోలీసులు.

ఫ్లాట్ లోపల ఎక్కడి వస్తువులు అక్కడే ఉన్నాయి. అన్నే బ్యాగు కూడా అక్కడే ఉండటంతో బ్యాగు తెరిచి అందులోని వస్తువులు, దుస్తులను పరిశీలించారు. వాటిలో అన్నే పాస్‌పోర్టు, అక్టోబర్ 27వ తేదీన సిడ్నీ వెళ్లడానికి ఆమె బుక్ చేసుకున్న రిటర్న్ టికెట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాచ్‌మ్యాన్‌ను పలుమార్లు ప్రశ్నించినా తనకేమీ తెలియదని, అన్నే ఎప్పుడు గది నుంచి వెళ్లిందో తనకు తెలియదని చెబుతున్నాడు.



అన్నే ఈ ఫ్లాట్‌లో ఆగస్టు 28వ తేదీ వరకు ఉన్నట్లు సెల్‌ఫోన్ టవర్ లోకేషన్ స్పష్టం చేసింది. ఆ తర్వాత అనంతపురం జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుంచి కేరళకు వెళ్లినట్లు టవర్ లోకేషన్స్ సూచిస్తున్నాయి. ఒకవేళ అన్నే కేరళ వెళితే పాస్‌పోర్టు, దుస్తులు వదిలేసి ఎందుకు వెళ్తుంది? అదీగాక ఆగస్టు 28వ తేదీ తర్వాత అన్నే ఎక్కడా డబ్బు డ్రా చేయలేదన్న విషయాన్ని ఆమె బ్యాంకు స్టేట్‌మెంట్ స్పష్టం చేస్తోంది. అంటే అన్నే కేరళ వెళ్లలేదా? ఇక్కడే మాయమైందా? అనే అనుమానాల నేపథ్యంలో వాచ్‌మ్యాన్ భగవంతుడ్ని మరోసారి విచారించాలని భావించారు డీఎస్పీ శ్రీనివాస్. అంతలో కేరళ వెళ్లిన పోలీసు బృందం నుంచి కీలక సమాచారం అందింది డీఎస్పీకి.

"సార్ ... అన్నే ఫోన్ ట్రేస్ అయ్యింది. ఆ ఫోన్ వాడుతున్నది ఆమె కాదు. ఒకడు దొరికాడు. వాణ్ని పట్టుకుని వస్తున్నాం" అని క్రైం పార్టీ కానిస్టేబుళ్లు చెప్పారు.

●●●

ఆ తర్వాత ఒకరోజు అన్నే మిస్సింగ్ కేసు మిస్టరీ వీడిందని ఎస్పీ రాజశేఖర్‌బాబు ప్రకటించారు. విలేఖరుల సమావేశంలో ఆయన చెప్పిన వివరాలివి ఇవీ-

"అన్నేను దారుణంగా హత్య చేశారు. అది కూడా కేవలం 20

అన్నే ఈ ఫ్లాట్‌లో ఆగస్టు 28వ తేదీ వరకు ఉన్నట్లు సెల్‌ఫోన్ టవర్ లోకేషన్ స్పష్టం చేసింది. ఆ తర్వాత అనంతపురం జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుంచి కేరళకు వెళ్లినట్లు టవర్ లోకేషన్స్ సూచిస్తున్నాయి. ఒకవేళ అన్నే కేరళ వెళితే పాస్‌పోర్టు, దుస్తులు వదిలేసి ఎందుకు వెళ్తుంది? అదీగాక ఆగస్టు 28వ తేదీ తర్వాత అన్నే ఎక్కడా డబ్బు డ్రా చేయలేదన్న విషయాన్ని ఆమె బ్యాంకు స్టేట్‌మెంట్ స్పష్టం చేస్తోంది. అంటే అన్నే కేరళ వెళ్లలేదా?

వేల కోసం ...." అనగానే అక్కడున్నవారంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

"ఆస్ట్రేలియా నుంచి వచ్చిన అన్నే సాయిగౌరీ అపార్ట్‌మెంట్స్‌లోని 304 ఫ్లాట్‌ను వాచ్‌మ్యాన్‌కు 30 వేల రూపాయలు అడ్వాన్స్‌గా ఇచ్చి అద్దెకు తీసుకుంది. అపార్ట్‌మెంట్ ఓనర్ సలీల్ భాటియాకు రూ. 10 వేలు ఇచ్చి మిగతా రూ. 20 వేలు వాచ్‌మ్యాన్ తన దగ్గరే పెట్టుకున్నాడు. అయితే ఫ్లాట్ అసౌకర్యంగా ఉందని, ఇప్పటివరకూ ఉన్న రోజులకు అద్దె పట్టుకుని అడ్వాన్స్‌లో మిగిలిన సొమ్ము తిరిగి ఇవ్వాలని ఆగస్టు 26వ తేదీన ఆమె వాచ్‌మ్యాన్‌ను అడిగింది. అదే అపార్ట్‌మెంట్‌లో మంచి సౌకర్యాలు కలిగిన మరో ఫ్లాట్ ఇస్తానని వాచ్‌మ్యాన్ చెప్పగా ఆమె నిరాకరించి తన డబ్బులు వెనక్కి ఇవ్వాలని పట్టుపట్టింది. యజమానికి తెలియకుండా తాను తీసుకున్న 20 వేలను తిరిగి ఇవ్వడం ఇష్టం లేక దగ్గరలో ఉన్న మరో వాచ్‌మ్యాన్ బోయ పోతులయ్యకు విషయం చెప్పాడు. దాంతో వారిద్దరూ కూడబలుక్కుని ఆమెను హతమార్చి రూ. 20 వేలను చెరి సగం పంచుకుందామని నిర్ణయించుకున్నారు. అదే రోజు ఉదయం 11.30 గంటల సమయంలో ఆమె ఉంటున్న గదికి వెళ్లారు. పథకం ప్రకారం తొలుత పోతులయ్య ఆమె దగ్గరికి వెళ్లి గొంతు బిగపట్టగా, భగవంతుడు ఆమె నోరు, ముక్కు మూసి హతమార్చాడు. అనంతరం ఆమె వద్ద ఉన్న సెల్‌ఫోన్, రూ. 3500 నగదు తీసుకుని పోతులయ్య అక్కడి నుంచి పరారయ్యాడు. భగవంతుడు గదికి తాళం వేసి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో తన బావమరిదైన డ్రైవర్ నాగరాజు సాయంతో అన్నే శవాన్ని ఓ దుప్పటిలో చుట్టి సుమోలో వేసుకుని కొత్తచెరువు మండలం మరకుంటపల్లి గ్రామ పొలాల్లోకి తీసుకెళ్లి పాతిపెట్టి వచ్చాడు. తర్వాత భగవంతుడు తనకేమీ తెలియనట్టు తన పనులు తాను చేసుకోవడం మొదలెట్టాడు. అన్నే ఫోన్ తీసుకుని నాగరాజు కేరళ వెళ్లాడు. సెల్‌ఫోన్ టవర్ ద్వారా నాగరాజు ఆచూకీ కనుగొని అతన్ని పట్టుకోవడంతో ఎట్టకేలకు కేసు చిక్కుముడి వీడింది" అని ఎస్పీ సమావేశాన్ని ముగించారు.

- వేముల సత్యనారాయణ, 99854 88800

పట్టుదలే నన్నిక్కడికి చేర్చింది

భర్త: స్వామీ.. భార్యాభర్తల గొడవలలో ఎక్కువగా భర్తలే సర్దుకుపోతారు ఎందుకు స్వామీ..

స్వామి: తప్పదు నాయనా.. లేకపోతే భార్యలు బట్టలు సర్దుకు పోతారు..

భర్త: అంటే ఈ విషయంలో పట్టుదలగా ఉండే భర్తలే ఉండరా స్వామీ..?

స్వామి: నేను లేనా నాయనా.. నా లాంటి వాళ్లందరూ ఒకప్పటి పట్టుదల కలిగిన భర్తలే!

నీకు ఆ భయం అక్కర్లేదు

"నువ్వు నన్ను నిజంగా ప్రేమిస్తుంటే .. పెళ్లిలో కట్నం ప్రసక్తి తీసుకురాకూడదు మధూ .." గోముగా అంది అర్పిత.

"నీకు ఆ సమస్యే ఉండదు డియర్ .. ఎందుకంటే అసలు నేను పెళ్లి ప్రస్తావనే తీసుకురాను" అభయమిచ్చాడు మధు.

మిక్స్చర్ పొట్లం

బొమ్మలు : **వెంకట్**

ఛాయా'చిత్రం'

మార్జాల సూక్తి :
శిరోకవచం ధరించండి!
ప్రాణాలు కాపాడుకోండి!!

పేకాట నాన్న

"డాడీ .. సాయంత్రం పూట అయినా బయటకి కదలనివ్వవేమిటి నన్ను ... అలా బయటకెళ్లి కాసేపు ఆడుకుని వస్తాను" బతిమాలాడు బుజ్జిబాబు.

"ఆడుకోడానికి వెళ్తావా .. కాళ్లు విరగ్గొడతా వెధవా ... ఇది ఆట కాదా .. ముందు ముక్కేయ్" కసిరాడు పాపారావు పేక ముక్కలు సరిచేసుకుంటూ.

అదే నువ్వు ...

యాక్సిడెంట్‌లో ఒకేసారి చనిపోయిన భార్యాభర్తలు కొంత కాలం తర్వాత అనుకోకుండా పైలోకాలలో ఒకరికొకరు ఎదురు పడ్డారు.

"అరె .. చాలా కాలం తర్వాత కనిపించారు. కాని పూర్తిగా మారిపోయారండి మీరు ... అచ్చం దెయ్యంలా ఉన్నారు" అంది భార్య.

"నువ్వు మాత్రం అప్పుడు ఇప్పుడు ఒకేలా ఉన్నావు" బదులిచ్చి ఎగిరిపోయాడు భర్త.

జీవనాధారం అదే

"ఏంటి నీ ప్రాబ్లమ్?" అడిగాడు డాక్టర్.

"పది మంది ఉన్న గుంపులోకి వెళ్లగానే చేతులు వణుకుతున్నాయి డాక్టర్" చెప్పాడు కోటయ్య.

"గుంపులోకి వెళ్లడం మానేయండి" సలహా ఇచ్చాడు డాక్టర్.

"పని చేయకపోతే బతకేదెలా డాక్టర్ .. నేను జేబుదొంగని" అసలు సంగతి చెప్పాడు కోటయ్య.

స్వామి ప్రసాదం

"నీకేమైనా పిచ్చా .. " ఇంట్లోకి వస్తూనే గట్టిగా అరిచాడు సూరిబాబు.

"అయ్యో .. నేనేం చేశానండీ" అమాయకంగా అడిగింది అలివేలు.

"కనిపించిన వారందరితో ఆ నిత్యానంద స్వామి దయవల్లే కొడుకు పుట్టాడని చెబుతున్నావట" తల బాదుకున్నాడు సూరిబాబు.

సెగ దెబ్బ

"నువ్వు అంత స్పీడ్‌గా ఎందుకు వెళ్తావు?" అడిగింది విమానం రాకెట్‌ను.

"నీ కింద మంట పెట్టినప్పుడు తెలుస్తుంది ఆ బాధ ఏంటో" చెప్పింది రాకెట్.

గ్లిజరిన్ వాడితే పోలా ..

"మా ఆయనలో పెళ్లయినప్పటికీ ఇప్పటికీ చాలా మార్పొచ్చింది వదినా .." చెప్పింది రాజమణి.

"మార్పంటే ...?" ప్రశ్నించింది సుబ్బమ్మ.

"పెళ్లయిన కొత్తలో నా కంట్లో కన్నీరుని చూడలేకపోయేవాడు. ఇప్పుడు నా కంట్లో కన్నీరును చూడకుండా ఉండలేకపోతున్నాడు" గోడు వెళ్లబోసుకుంది రాజమణి.

సామాన్యులకు అందని భాష

ఒక అందమైన అమ్మాయి, ఒక మెడికల్ షాప్ బయట నుంచుంది. వచ్చిన కస్టమర్లు అంతా వెళ్లిపోయాక "ఏం కావాలమ్మా? వచ్చి చాలాసేపైనట్టుంది ... మందులు అడగడానికి అంత సిగ్గుపడితే ఎలా?" అన్నాడు షాపు యజమాని.

"ఏం లేదండి .. నా కాబోయే భర్త ఒక డాక్టర్. ఆయన మొదటిసారి లవ్‌లెటర్ రాశారు. ఒక్క ముక్కా అర్థం కావడం లేదు. కాస్త చదివి పెడతారా?" అని మళ్లీ సిగ్గుపడింది ఆ జవరాలు.

రాతప్రతులు - 2

రాత ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు దేశ, కాల, ప్రాంత, వాతావరణ మొదలైన విషయాల ఆధారంగా రాతప్రతుల పరిణామక్రమాన్ని చూద్దాం...

ముద్రణకు ముందు రాత ప్రారంభదశలో మన పూర్వులు తాము తెలుసుకున్న విషయాలను భావితరాలకు తెలియబరచాలన్న ఉద్దేశ్యంతో, శాశ్వతంగా ఉండాలన్న ఆకాంక్షతో మొదట రాళ్ళపైన రాశారు. ఈ రాయిని 'శిలాలేఖ' అని పిలుస్తారు. ఇది అతి ప్రాచీనమైన రాతకు నిదర్శనం. 3వ శతాబ్దం నుండి

రాతి చరిత్రలు

ఈ రాతప్రతులు ఉన్నట్టు భావిస్తున్నారు. ఈ రాతను నాలుగు రకాలుగా చూడవచ్చు. 1. పెద్ద పెద్ద రాతిబండలపైన 2. రాతి స్తంభాలపైన 3. దేవాలయాల గోడలపైన 4. ముద్రలను ఆధారం చేసుకుని. వీటిపైన చరిత్ర, శాసనాలు, కులమతాలకు సంబంధించిన విషయాలు ప్రధానంగా రాయబడ్డాయి.

కొన్ని ఉదాహరణలు -

1. ఈజిప్టులో 5000 సంవత్సరాల క్రితమే రాయబడిన 'రోసెట్టా' (The Rosetta stone of Egypt).
2. మెవాడలోని జైనుల 'ఉన్నత శిఖర పురాణం'.
3. భోజరాజు ప్రాకృతంలో రాసిన కూర్మ శతకము.
4. విగ్రహరాజు రాసిన 'హరకేళి నాటకము'.
5. అశోక చక్రవర్తి కాలం నాటిశిలా శాసనము.

- డా. పాలెపు సుబ్బారావు,
98499 56036

కళ్లజోడు

ఈ వారం కవిత

లోకమంతటినీ కళ్లద్దాలలోంచే చూస్తాను
కళ్లద్దాలు నాకు చాలా అవసరం
ఏది చూడాలన్నా ఎవర్ని చూడాలన్నా
కళ్లజోడు కావలసిందే

పక్కింటివాళ్లను, చాకలి, పోస్ట్‌మేన్
ఎవర్ని చూడాలన్నా కళ్లద్దాలు కావాలి

రాధాకృష్ణుడు చేయీచేయి పట్టుకొని వస్తుంటే
రాధను రాధగా కృష్ణుణ్ణి కృష్ణుడిగా పోల్చుకోటానికి
నాకు కళ్లజోడుండాలి

కొత్తవాళ్లతో చుట్టాలతో స్నేహితులతో
మాట్లాడేటప్పుడు
వాళ్లకూ నాకూ మధ్య అద్దాల గోడలాగ
నా కళ్లకు అద్దాలుంటాయి

బొమ్మ : **అక్బర్**

కళ్లద్దాలలోంచే నేను పిల్లలతో
పూలతో దేవుడితో మాట్లాడతాను
నా పగటికలలూ కళ్లజోడులోంచే
కళ్లద్దాలతోనే ఉయ్యాల లూగుతాను
పాటా మాటా శబ్దం నిశ్శబ్దం
కళ్లద్దాల వెనకనుంచే

కళ్లజోడు పెట్టుకున్న వాళ్లందరూ గొప్పవాళ్లే
టెక్స్ట్ బుక్‌లో గాంధీజీ
బెత్తం ఝుళిపించే మేష్టారు
పోస్ట్‌మేన్ అప్పారావు
అందరికీ కళ్లజోళ్లున్నాయి
అందరూ గొప్పవాళ్లే

చిన్నప్పుడు నాకు కళ్లజోడు లేదు
కాని ఇప్పుడు దేవతలకీ స్వాములవార్లకీ
ముఖం చుట్టూ ఉండే తేజోవలయం లాగ
పండితుడి తళతళమెరిసే బట్టతల లాగ
షావుకారి పెద్ద బొజ్జ లాగ
నాకూ కళ్లజోడుంది

తమిళం : **సావిత్రీ రాజీవన్**
అనుసరణ : **రామమోహనరాయ్, 99597 78698**

11-17 సెప్టెంబర్ 2016

అనుగ్రహం

డాక్టర్ పి.ఎ.రామన్

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

శ్రమకు తగ్గ ప్రతిఫలం అందుతుంది. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. సంతోషకరమైన వార్తలు వింటారు. రోజువారీ ఖర్చులే ఉంటాయి. వ్యవహార ఒప్పందాలకు అనుకూలం. శనివారం నాడు ఒత్తిళ్లకు లొంగవద్దు. పనులు స్వయంగా చూసుకోవాలి. పరిచయాలు విస్తరిస్తాయి. పెట్టుబడుల విషయంలో నిర్ణయానికి రాగల్గుతారు. అవివాహితులకు శుభవార్తా శ్రవణం. విలాస వస్తువులు అమర్చుకుంటారు. పత్రాలు, రశీదులు జాగ్రత్త. ఉద్యోగయత్నంలో నిరుత్సాహం వీడండి.

వృషభం : కృత్తిక 2,3,4; రోహిణి, మృగశిర 1,2 పాదాలు

దీర్ఘకాలిక సమస్యలు కొలిక్కి వస్తాయి. కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఖర్చులు సామాన్యం. సకాలంలో పనులు పూర్తి చేస్తారు. యత్నాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. ఆది, సోమ వారాల్లో వివాదాస్పద విషయాల్లో జోక్యం తగదు. మీ ఊహలు నిజమవుతాయి. చెప్పుడు మాటలకు ప్రాధాన్యమివ్వవద్దు. ఆత్మీయులతో సంప్రదింపులు జరుపుతారు. ఒక సమాచారం ఆలోచింపచేస్తుంది. వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. భాగస్వామిక ఒప్పందాలకు అనుకూలం.

మిథునం : మృగశిర 3,4; ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు

సర్వత్రా అనుకూలతలుంటాయి. సన్నిహితుల ప్రోత్సాహం ఉంటుంది. ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. అవకాశాలు అందిపుచ్చుకుంటారు. ఖర్చులు సామాన్యం. పనులు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. మంగళ, బుధ వారాల్లో కుటుంబ విషయాలు గోప్యంగా ఉంచండి. మీపై శకునాల ప్రభావం అధికం. శుభకార్యం నిశ్చయమవుతుంది. వివాహ వేదికలు అన్వేషిస్తారు. నగదు, వాహనం జాగ్రత్త. వ్యాపారాలు ఊపందుకుంటాయి.

కర్కాటకం : పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఉద్యోగ బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తారు. మీ కష్టం వృధా కాదు. ఒక వ్యవహారంలో ధనం అందుతుంది. విలాసాలకు బాగా వ్యయం చేస్తారు. స్థిరాస్తి అమర్చుకునే దిశగా ఆలోచిస్తారు. ఆది, గురు వారాల్లో పనులు హడావుడిగా సాగుతాయి. వైద్యసేవలు అవసరమవుతాయి. ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. బంధుత్వాలు బలపడతాయి. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఆర్థికంగా బాగుంటుంది. రుణబాధలు తొలగుతాయి. కొన్ని లక్ష్యాలు సాధిస్తారు. ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యవహారాలు సమర్థంగా నిర్వహిస్తారు. సంతానం భవిష్యత్తు పట్ల శ్రద్ధ వహిస్తారు. మీ ప్రమేయంతో శుభకార్యం నిశ్చయమవుతుంది. పనులు చురుకుగా సాగుతాయి. బాధ్యతలు అప్పగించవద్దు. మంగళ, శని వారాల్లో నమ్మకస్తులే మోసగించేందుకు యత్నిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించండి. ప్రియతముల గురించి ఆందోళన చెందుతారు.

కన్య : ఉత్తర 2,3,4; హస్త, చిత్త 1,2 పాదాలు

ఓర్పుగా వ్యవహరించాలి. మీ తప్పిదాలను సరిదిద్దుకోండి. ఎవరినీ నిందించవద్దు. యత్నాలు ఫలించవు. ఖర్చులు అధికం, ప్రయోజనకరం. గురు, శుక్ర వారాల్లో పనుల ప్రారంభంలో ఆటంకాలెదురవుతాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పదవుల నుంచి తప్పుకుంటారు. ఆత్మీయుల సాయంతో ఒక సమస్య సానుకూలమవుతుంది. మానసికంగా కుదుటపడతారు. వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. వృత్తి ఉద్యోగ బాధ్యతల్లో ఏకాగ్రత వహించండి.

తుల : చిత్త 3,4; స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

మంచికి పోతే చెడు ఎదురవుతుంది. మీ వ్యాఖ్యలు వివాదాస్పదమవుతాయి. ఆగ్రహావేశాలు అదుపులో ఉంచుకోవాలి. శనివారం నాడు తొందరపాటు నిర్ణయాలు తగవు. ఆత్మీయుల సలహా పాటించండి. రాబడికి మించిన ఖర్చులుంటాయి, ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. సాయం చేసేందుకు అయినవారే వెనుకాడుతారు. మీ శ్రీమతి సాయంతో ఒక సమస్య సానుకూలమవుతుంది. కొత్త విషయాలు తెలుసుకుంటారు. వ్యాపారాల్లో స్వల్ప నష్టాలు, చికాకులు ఎదుర్కుంటారు.

వృశ్చికం : విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారం కొత్త యత్నాలు ప్రారంభిస్తారు. కష్టానికి ప్రతిఫలం అందుతుంది. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆదాయ వ్యయాలు సంతృప్తికరం. ఊహించిన ఖర్చులే ఉంటాయి. పనులు మొండిగా పూర్తి చేస్తారు. పరిచయాలు ఉన్నతికి తోడ్పడతాయి. ఆప్తులకు వివాహ సమాచారం అందిస్తారు. అవగాహన లేని విషయాల్లో జోక్యం తగదు. నగదు, పత్రాలు జాగ్రత్త. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. పెద్దలతో సంప్రదింపులు జరుపుతారు. మీ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుంది.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

అన్నింటా మీదే పైచేయి. వాగ్ధాటితో ఆకట్టుకుంటారు. పదవుల స్వీకరణకు అనుకూలం. బంధువులతో సంబంధాలు బలపడతాయి. శుభకార్యం నిశ్చయమవుతుంది. ఒప్పందాలు, పెట్టిపోతల్లో ఏకాగ్రత వహించండి. స్తోమతకు మించి ఖర్చులుంటాయి. పొదుపు మూలక ధనం అందుతుంది. మొహమాటాలు, భేషజాలకు పోవద్దు. పనులు ప్రారంభంలో నిదానంగా సాగుతాయి. అవివాహితుల్లో ఉత్సాహం నెలకొంటుంది.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4; శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు

ఎటువంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొంటారు. ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. తక్కువ అంచనా వేసిన వారే మీ సమర్థతను గుర్తిస్తారు. రోజువారీ ఖర్చులే ఉంటాయి. కొన్ని పనులు అనుకోకుండా పూర్తి చేస్తారు. ఆది, సోమ వారాల్లో పరిచయస్తుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. కార్యక్రమాలు వాయిదా వేసుకుంటారు. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. కొత్త యత్నాలకు శ్రీకారం చుడతారు.

కుంభం : ధనిష్ఠ 3,4; శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆందోళన తొలుగుతుంది. మానసికంగా కుదుటపడతారు. పనులు సకాలంలో పూర్తి కాగలవు. బాధ్యతలు అప్పగించవద్దు. పెద్దలతో సంప్రదింపులు జరుపుతారు. మీ అభిప్రాయాలను కచ్చితంగా తెలియజేయండి. ఇతరుల విషయాల్లో జోక్యం తగదు. మంగళ, బుధ వారాల్లో విమర్శలు, అభియోగాలు ఎదుర్కుంటారు. పరిచయాలు, బంధుత్వాలు బలపడతాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి. వేడుకలు, వినోదాల్లో పాల్గొంటారు. ఉద్యోగ బాధ్యతలు పెరుగుతాయి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

అనుకున్న లక్ష్యం సాధిస్తారు. పలుకుబడి పెరుగుతుంది. అవకాశాలు కలిసివస్తాయి. ఖర్చులు అధికం. ధనానికి లోటుండదు. గురు, శుక్ర వారాల్లో అనేక పనులతో సతమతమవుతారు. సంప్రదింపులు, ఒప్పందాలకు అనుకూలం. మొహమ్మాటాలకు పోవద్దు. మీ అభిప్రాయాలను లౌక్యంగా వ్యక్తం చేయండి. శుభకార్యం నిశ్చయమవుతుంది. వివాహ వేదికలను అన్వేషిస్తారు. ఉద్యోగం కంటె స్వయం ఉపాధి కలిసివస్తుంది. వృత్తుల పురోభివృద్ధి. వ్యాపారాల్లో ఆటంకాలు, నష్టాలను దీటుగా ఎదుర్కుంటారు.

అవునా!

అమెరికాలోని 'స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ'ని తీసి, దాని స్థానంలో హిట్లర్ ప్రతిమని ప్రతిష్ఠించాలని నాజీలు భావించారట.

b మన ముక్కు 50 వేల రకాల వాసనలను గుర్తించగలదు.

b ప్రపంచంలో అత్యుత్తమ నీటిపారుదల వ్యవస్థ కలిగిన దేశం పాకిస్థాన్.

హాలీవుడ్ నటుడు ఆండ్రే ఒకసారి నాన్ స్టాప్‌గా 156 బీర్లు తాగేశాడు.

b రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్ చంపిన యూదుల సంఖ్య కంటే జపనీయుల చేతిలో చంపబడ్డ చైనీయుల సంఖ్య చాలా ఎక్కువ.

b ఈజిప్ట్ రాణి క్లియోపాత్ర నల్లచీమల, పేడ పురుగుల రక్తంతో చేసిన లిప్‌స్టిక్‌ని అలంకరించుకునేదట.

జపనీయులు తినే 'ఫుగు' (Fugu) అనే చేప చాలా విషపూరితమైనది. అందుకే దీన్ని శుభ్రం చేసి వండే చెఫ్‌కు లైసెన్స్ తప్పనిసరి.

b పారిస్‌కు చెందిన లూయిస్ విట్టన్ (Louis Vuitton) అనే బ్యాగుల కంపెనీ ఏడాదిలోపు అమ్ముడుపోని బ్యాగులను కాల్చివేస్తుంది.

b అమెరికన్లలో 45 శాతం మందికి సూర్యుడు ఒక నక్షత్రం అనే విషయం కూడా తెలియదట.

అదృష్ట రత్నజ్యోతి

రమేశ్చంద్ర మహర్షి

సెల్ : 92465 82255, ఫోన్ : 040-6522 5554

డి.బి.ఎన్., హైద్రాబాద్

మా పాప జన్మకుండలి వివరించగలరు. తండ్రికి ఎలా ఉంటుంది?

ఈ జన్మకుండలి ప్రకారం- నక్షత్రం ఉత్తర. కన్యా రాశి.

1. రుచక మహాయోగం వలనా, శని కుజుల వలన పేరెంట్స్‌కు మంచి గృహయోగం.

ఈమె 12వ ఏట అది సాకారమవుతుంది. ఇక ఈమెకు వ్యక్తిగతంగా అమరే గృహాల సంఖ్య 2. వాటిలో ఒకటి పెలాషియల్ బిల్డింగ్.

అలాగే తృతీయ చతుర్థాధిపతుల పరస్పర వీక్షణ కారణంగా ఈమె పేరు మీద ఇప్పుడు కానీ, భవిష్యత్తులో తనకు కానీ రియల్ ఎస్టేట్/ కన్‌స్ట్రక్షన్ బిజినెస్ కలిసి వస్తుంది.

ఏది ఏమయినా చతుర్థం మీద కుజ శనుల ప్రభావం, చతుర్థాత్ చతుర్థం సప్తమం మీద శని కుజుల ప్రభావం ఇక్కడ గృహ యోగాన్నిచ్చే ఒక చిత్రమయిన కాంబినేషన్.

2. కుజ శని గురుల ప్రభావం వలన విద్య ఇంజినీరింగ్... సివిల్ ఇంజినీరింగ్! ఉద్యోగ స్థానాధిపతికి గురుశుక్రుల శుభకర్తరి, అలాగే స్థితి లాభం కావడం వలన వృత్తిలో ఉన్నత స్థితి.

3. ఎన్ని కాంబినేషన్స్ ఎలా ఉన్నా ఈ చార్ట్‌లో ఉండకూడని ఒక కాంబినేషన్ అదృష్ట దురదృష్ట స్థానాధిపతుల కలయిక. దానికి గట్టి పరిహారాలు పాటించడం అవసరం.

పితృ స్థానంలో చంద్ర కేతువుల కలయిక, శని రాహువుల వీక్షణ వలన తండ్రికి హింసా ప్రవృత్తి ఉంటుంది. ఈ కోణంలో ఈమె తల్లి... అంటే మీరు కొన్ని పరిహారాలు పాటించాలి. అదే చంద్రుడు భర్తృ స్థానాధిపతి కావడం అనే కారణం వలన శారీరకంగా హింసించే ఈ ప్రవృత్తి, ఈమె భర్తకు కూడా ఉంటుంది. సప్తమ శని వలన, అధిపతికి ద్విస్వభావ రాశి స్థితి వలన, కుజ దోషం వలన, కుజ రాహువుల వీక్షణ వలన ఈమెకు ద్వికళత్రం ఉంటుంది. మొదటి వివాహం రాహువులో శనిలో... అంటే 26లో.

ఎన్ని పరిహారాలు చేసినా ఇది చెడిపోయేదే... విడిపోయేదే!

ఆ విడిపోవడం రాహువులో కేతువులో... అంటే ఈమె 30వ సంవత్సరంలో. ఇదే పీరియడ్‌లో ఈమె తండ్రికి గండం ఉంటుంది. అది దాటాలి. ఇక ద్వితీయ వివాహం... రాహువులో శుక్రునిలో... అంటే 32లో.

4. ఈ మొత్తం ఎపిసోడ్‌లో అర్థం చేసుకోవలసిన విషయం, మొదటి వివాహంలో ఎట్టి పరిస్థితిలోనూ సంతానం కలగకుండా చూసుకోవడం!

సంతానం కలిగేది శుక్రుని భుక్తిలో... అంటే 33, 34 వయసులో. అది విదేశాల్లో. రెండవ సంతానం లేదు, వద్దు! వద్దూ అనడానికి కారణం... శారీరక లోపాలు కలుగుతాయి!

5. 37వ సంవత్సరం వరకూ నడిచే రాహు దశ విదేశ నివాసాన్ని కొనసాగిస్తుంది. ఉద్యోగంలో యోగాన్నిస్తుంది.

6. 37 నుండి 16 సంవత్సరాలు నడిచే గురు దశ యోగిస్తుంది. అది కమ్యూనికేషన్స్ రంగం అయితే అతిశయించి యోగిస్తుంది. అలాగే 36వ సంవత్సరంలో ఏర్పడే గృహయోగంతో యోగం పడుతుంది. అది... రియల్ ఎస్టేట్/కన్‌స్ట్రక్షన్ బిజినెస్ వైపు నడిపిస్తుంది. ఈ రెండు వ్యాపారాలూ కలిసి రావాలంటే కేతువుకు పరిహారాలు పాటించడం అవసరం!

అయితే ఇదే గురు దశలో మోకాళ్ళకు సంబంధించిన అనారోగ్యం బాధించకుండా పరిహారాలు పాటించి జాగ్రత్తపడాలి.

అదృష్టరత్నం : వజ్రం.

అదృష్ట దిక్కు : సౌత్ ఫేసింగ్ అయితే అశాంతి. నార్త్ ఫేసింగ్ అయితే అదృష్ట దురదృష్టాల దోబూచులాట.

ఈ ఫలితాలన్నీ ఈ జాతకురాలి వరకు మాత్రమే అని గ్రహించేది!

పుస్తక ప్రపంచంలో ఒక మహా ఆవిష్కారం **'అధినేత'**. 1992లో సంచలనం సృష్టించిన **రమేశ్చంద్ర మహర్షి** విరచిత **'అధినేత'** ఇప్పుడు మార్కెట్‌లో మళ్లీ విడుదలయింది. **అధినేత, మహాసముద్రం** ప్రతులు అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో లభిస్తాయి.

Advt

బేతాళుడితో శైలజ

ఈ వారం కథ

1 పి.వి. సునీల్ కుమార్

బొమ్మలు : అక్బర్

విసుగు చెందని విక్రమార్కుడు తిరిగి చెట్టు దగ్గరికి వెళ్ళి, చెట్టుపైనుండి శవాన్ని దించి భుజాన వేసుకుని ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం వైపు నడవసాగాడు, ఇవియం దగ్గరకి వెళుతున్న ఓటరులాగా. శవంలో ఉన్న బేతాళుడు మౌనంగా సాగిపోతున్న విక్రమార్కుడితో "రాజా... ఈ నిశీధివేళలో, ఈ నక్కల ఊళల మధ్య చితులూ, శవాలూ దాటుకుంటూ ఎవరికోసం శ్రమపడుతున్నావో తెలీదు.. నీకు శ్రమ తెలీకుండా ఉండటానికి ఒక కథ చెబుతాను విను. పూర్వం చిత్రకూట పర్వతపాదం వద్ద ఉద్దండపురం గ్రామంలో..."

కథలో మునిగిపోయింది శైలజ.



శైలజకు ఇష్టమైనవి కొన్ని ఉన్నాయి. వేరుశనగపప్పు, బెల్లం ఉండ నోట్లో వేసుకుని చప్పరిస్తూ... కొంచెం కొంచెం కొరుక్కుంటూ చందమామ కథలు చదవడం అంటే భలే ఇష్టం. అలాగే చేతులకి గోరింటాకు పెట్టుకుని రంగు రంగుల గాజులు రెండు చేతుల నిండా వేసుకుని వాటి చప్పుడు వినడం ఆమెకి ఇష్టం. అలానే తాను పుట్టి పెరిగిన అప్పలరామునిలంక అన్నా కూడా.

రేపు తమ ఊరు వెళ్ళబోతోంది, అమ్మతో కలిసి. చాలాకాలమైంది అక్కడికి వెళ్ళి.

గోదావరి లంకలన్నీ భలే అందంగా ఉంటాయి. చుట్టూతా ప్రవహించే నీళ్ళు లేదా ఘనీభవించిన ఇసుక మేటలు. ఎటుచూసినా పచ్చని ఆకుల్తో పెళ్ళిపందిరిలాగా కళకళలాడే కొబ్బరిచెట్లు. పచ్చ పరికిణీ వేసుకున్న అందమైన అమ్మాయి పాదాలకు పారాణి పూసినట్టు కొబ్బరి చెట్ల మొదళ్ళలో పైరు పచ్చ వరిపొలాలు.

ఈ చెట్ల మధ్య పాపిడి తీసినట్టుగా రోడ్డు. గాలి కూడా పచ్చటి వాసనేస్తూ కమ్మగా ఉంటుంది. అది వేసవికాలం అయితే వెచ్చని పచ్చదనం... ప్రియురాలి శ్వాసలా. చలికాలమైతే చల్లటి పచ్చదనం... తల్లిశ్వాసలా.

ఇంతకంటే అందమైన దేశాలూ, ప్రదేశాలూ ఉంటాయా? ప్రశ్న... బేతాళప్రశ్న. శైలజ మెదడులో తిరిగే ప్రశ్న. అమ్మానాన్నల్తో, అత్తమ్మ మామయ్యలతో, పిన్ని బాబాయిలతో కలిసి అందరిలా తిరుమల వెంకన్న దర్శనానికి ఎప్పుడూ వెళ్ళలేదు శైలజ. వాళ్ళంతా వేరేగా వెళ్ళేవాళ్ళు... ఎందుకు?... అదింకో ప్రశ్న.

కానీ తల్లితో కలిసి వెంకన్న మొక్కు తీర్చుకోడానికి యాత్రా బస్సులో వెళ్ళినపుడు బద్వేలు దగ్గర కిటికీలోంచి తల బయటపెట్టి చూసి అమాంతం ఝుడుసుకుంది శైలజ. అక్షరదోషమైనా ఆ జడుపుకి ఆ మాత్రం అవసరమే. కనుచూపుమేరలో కానరాని నీటి జాడ.

ఎర్రటి నేలలు. అక్కడక్కడా పిచ్చిచెట్లు, రాళ్ళు రప్పలు... రాళ్ళ దుప్పటి పరిచేసినట్టు. గుట్టలు... రాళ్ళన్నీ పోగేసినట్టు. వణుకు... వెన్నులోంచి ఎగదన్నింది.

అయితే ప్రపంచమంతా పచ్చగా ఉండదన్నమాట. ఒక బేతాళ ప్రశ్నకి సమాధానం దొరికింది. ఆ ప్రశ్న చచ్చిపోతూ ఇంకో బేతాళ ప్రశ్నకి పురుడు పోసింది. కానీ, ఎందుకు? ఎందుకు అన్నిచోట్లా పచ్చదనం ఉండదు?

అమ్మని అడిగింది. అమ్మ అందరి అమ్మల్లాగా కాదు. కమ్యూనిస్టు తాతగారికీ, భక్తిపరురాలైన మామ్మకీ పుట్టింది. అందుకే ఆ ప్రశ్నకి సమాధానం చెప్పగలదు.

"ఎందుకూ అంటే ఏం చెప్పగలమే అమ్మా... అంతా అపసవ్యపు పాలన, పెట్టుబడిదారుల స్వార్థం తప్ప ప్రజల గోడు పట్టించుకోరు. అందుకే. అయినా ఈ ప్రశ్నకి సమాధానం ఈ రాళ్ళసీమ నుండి తమ ప్రతినిధులుగా ఎంపికై, పరిపాలన సాగించిన, సాగిస్తున్న నాయకుల్ని ప్రజలు అడగాలి. నువ్వు నన్ను, నేను నిన్ను కాదు" అంది అమ్మ.

"మరి ఎందుకు అడగరు అమ్మా? జనం ఎందుకు అడగరు? అడగటమే కదా?" అంది శైలజ.

"అడగాలంటే ఎలక్షన్లలో కక్కుర్తిపడ్డ ఐదొందలు అడ్డంపడతాయేమో" అంది అమ్మ.

"ఎందుకు కక్కుర్తి పడటం అమ్మా?" అడిగింది శైలజ.

"మప్పేవాడుంటే మప్పించుకునే వాడుండడా? చెడగొట్టేవాడు నాయకుడైతే ఏమవుతుంది? ఇదే అవుతుంది. మొగుడనే వాడు పెళ్ళాం మానమర్యాదల్ని కాపాడాలి. కానీ బ్రోకరు మొగుడైతే వాటిని అమ్ముకో చూస్తాడు... ఇదీ అంతే" అమ్మ కళ్ళల్లో నీళ్ళు.

ఏదో గుర్తుకు వచ్చినట్టు. అరగనిదేదో కడుపులోంచి ఎగదన్నినట్టు.

ఆ నీళ్ళు చూసి ఇక అడగలేకపోయింది శైలజ. కానీ ప్రశ్న చచ్చిపోలేదు. ఎవడు మప్పేడు? ఎందుకు మప్పేడు? తప్పు మప్పేవాడిదేనా? మప్పించుకునే వాడిది కాదా? మందు మప్పితే మప్పించుకుంటారు. విషం మప్పుతామంటే? మప్పించుకోరు కదా! అంటే తెలిసే... కావాలనే మప్పించుకుంటున్నారా?

ప్రశ్న... విక్రమార్కుడి మౌనం భగ్నం కాకుండా ఉండాలంటే బేతాళుడు ఈ ప్రశ్నే అడగాలి. జవాబు తెలిసీ చెప్పకపోతే నీ తల వెయ్యివక్కలు అవుతుంది అన్న హెచ్చరిక పనిచేయకుండా ఉండాలంటే ఏ శుంఠనో బేతాళుడి దగ్గరకి పంపితే సరిపోతుంది కదా! శుంఠకి ఏమీ తెలీదు. అన్నీ తెలిసిన తెలివైన విక్రమార్కుడిని ఎందుకు పంపడం? శుంఠలకేం కొదవా? మందు, డబ్బు మప్పించుకుని తమ జీవితాల్నీ తమ పిల్లల జీవితాల్నీ తరతరాలకీ తాకట్టు పెట్టే శుంఠలు మిలియన్లలో ఉన్నారు కదా? మళ్ళీ ప్రశ్న...

• • •

నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ గుడివాడ దాటేసరికి పచ్చని వసారాలోకి వచ్చినట్లుంటుంది. గుడివాడలో పచ్చితామరాకులో పెట్టి అమ్మే వేడివేడి తెల్లటి ఇడ్లీ, చిల్లుగారెలు, పల్చటి చట్నీల రుచి స్వాగతవచనాల్లా కమ్మగా ఉంటాయి.

ఆ తర్వాత ప్రయాణమంతా కొబ్బరి తోటల్లో, వరి పొలాల్లో బండి కట్టించుకుని వెళ్తున్నట్టుంటుంది. ఏసీ కంపార్టుమెంటులోకి వచ్చే గాలి కూడా తాజాగా మారిపోయినట్టుంటుంది.

ఎప్పుడెప్పుడు ఊరుని చూస్తానా అన్న ఆత్రం శైలజని కూర్చోనివ్వడం లేదు. అమ్మ వైపు చూసింది. అమ్మ స్థిమితంగా ఉంది. కానీ ఏదో చిన్న చిరాకు ఉన్నట్టు ఉంది. ఈవిడకి సింగపూరు బాగా అలవాటైపోయింది అనుకుంది శైలజ.

తను కార్పొరేట్ బ్యాంకర్. హాంకాంగ్ షాంఘై బ్యాంకింగ్ కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్. ఫండ్స్ ఫ్లో మానిటరింగ్ అండ్ అనాలిసిస్ ఎగ్జిక్యూటివ్. మంచి ఉద్యోగం. మంచి జీతం. మంచి జీవితం. సింగపూర్ అంటే సగం ప్రపంచం అక్కడే ఉంటుంది.

నరసాపురంలో బండి ఆగేసరికి మామయ్య రైలుపెట్టె దగ్గరకి వచ్చాడు. నవ్వుకుంటూ బండి దిగింది శైలజ. నరసాపురం ఎక్స్‌ప్రెస్‌ని నరసాపురం వచ్చేప్పుడు నవ్వులబండి అని వెళ్ళేప్పుడు ఏడుపుల బండి అని అంటారు.

దుబాయి లాంటి దేశాలకి పని కోసం పోయే ఆడా మగా ఈ బండిలోనే ఊరు వదిలి వెళతారు. అప్పుడు అందరూ ఏడుస్తూ ఉంటారు. వెళ్ళేప్పుడు అమాయకత్వాన్ని, అభిమానాన్ని, ప్రేమ ఆప్యాయతల్నీ తీసుకువెళ్ళి అక్కడ ఎడారిలో వాటిని వదిలేసి, వచ్చేప్పుడు అహంకారాన్ని, అనుమానాన్ని, ఆధిపత్యాన్ని, డబ్బుని, దర్పాన్ని తీసుకుని దిగబడతారు.

సాగనంపేటపుడు ప్రేమతో పంపినవాళ్ళు, తిరిగొచ్చినప్పుడు మాత్రం ఏం తెస్తారా అని దేబిరింపుతో చూస్తూ ఉంటారు.

రైలు దిగుతూనే కుశల ప్రశ్నలు అయిపోయాయి. నవ్వుల బండి నవ్వులు కూడా అయిపోయాయి.

మామయ్య ఐ-ట్వంటీ కారులో సామాను పెట్టి ఎక్కి కూచుంది శైలజ, అమ్మతో సహా. నరసాపురం గాలి త్రివిధ. బంగాళాఖాతం సముద్రపు గాలి, గోదావరి నది గాలి, కాలువ గాలి. మూడూ మూడు రకాల చల్లదనాలు, నులి వెచ్చదనాలు, పరిమళాలు కలిగి ఉంటాయి. దేని దారి దానిదే.

అయితే ఆ పరిసరాలు, పచ్చదనం కలిగించిన ఆహ్లాదం ఒక్కరోజే మిగిలింది శైలజకి.

• • •

"ఏం కోడలా... పప్పన్నం ఎప్పుడు పెడతావ్?" అడిగింది చింతకింది సావిత్రమ్మత్త. వాళ్ళ ఇల్లు చింతచెట్టు కింద ఉంటుంది. ఆ ఊళ్ళో సతీసావిత్రుల జనాభా ఎక్కువ కావడంతో గుర్తింపు కోసం ఈ రకమైన ఆధార్‌లు పెట్టుకోక తప్పలేదు.

శైలజ జవాబు చెప్పులోపు ఆమె తరఫున సమాధానం చెప్పింది పాపాయమ్మ పిన్ని.

"అందుకే వచ్చుంటదిలే శైలజమ్మ... లేకపోతే అంత దూరం నుండి ఎందుకొస్తారు? బోలెడు ఖర్చుకాదూ?" అని.

మనుషుల్ని చూడడానికి మనుషులు డబ్బు ఖర్చుచేసుకుని వస్తారు అనే నమ్మకాలు ఎప్పుడో పోయాయా? ఎందుకు పోయాయి? ఎలా పోయాయి? విక్రమార్కుడికి మరో ప్రశ్న. ఏం చెప్తాడు విక్రమార్కుడైనా?

అలా డబ్బు తగలేసి "ఊరికే" ఊరినీ, ఊరి మనుషుల్నీ చూసే మనుషులు లేకపోవడం వల్ల, లేదా అరుదు కావడం వల్ల ఈ రకమైన నమ్మకాలు స్థిరపడిపోయాయి అని చెపుతాడా?

అన్‌ప్రొడక్టివ్ అండ్ నాన్ ప్రాఫిటబుల్ ట్రాన్సాక్షన్ కింద జమ అయిపోయాయా మానవసంబంధాలు?

ప్రశ్న తర్వాత ప్రశ్న.

చిన్నగా నవ్వింది శైలజ.

"లేదత్తా... చాలా రోజులైంది కదా... ఊరు చూద్దామనిపించి వచ్చాము అంతే... అవునూ వేణు ఎలా ఉన్నాడు అత్తా" అంది నెమ్మదిగా.

"ఏమైనా మా కోడలు ఏమీ మారలేదు... అదే నవ్వు... చిన్నప్పుడు తనని మా వేణుగాడి పెళ్ళాం అనుకునేవాళ్ళం... బాగున్నాడమ్మా ఇశాపట్నం స్టీలు ప్లాంటులో పెద్ద కాంట్రాక్టరు... ఆళ్ళ అత్తారిది టెక్కలి" అంది సావిత్రమ్మత్త.

"అవునూ సుగుణ ఎలా ఉంది పిన్నీ" శైలజ అడిగింది పాపాయమ్మని.

"అదింకా గుర్తుందే నీకు... నీ తోటిదే కదా... ఇద్దరూ కలిసి స్కూలుకి వెళ్ళేవాళ్ళు... దానికి పెళ్ళయిపోయింది ఆరేళ్ళ క్రితమే... అప్పటికే ఆలస్యమనుకో... వాళ్ళ ఆయన బ్రేకినస్పెక్టరు... బాగానే ఉంది రాబడీ గట్రా... దానికి ఇద్దరు పిల్లలు... పెద్దది ఒకటో తరగతి, రెండోది ఇంకా బడికెళ్ళట్లేదు" అని పాపాయమ్మ పిన్ని సమాధానమూ, శ్లేషా, నిట్టూర్పూ, లేకితనమూ కలగలిపి చెప్పింది.

తన క్లాస్‌మేటు సుగుణ బాగుంది... సమాధానం. దానికి పెళ్ళయి ఇద్దరు పిల్లలు... సమాచారం. నీ తోటిదానికి పెళ్ళయి పిల్లలు కూడా ఉన్నారు. నువ్వు మాత్రం ఒంటికాయ సొంటికొమ్ములా ఉన్నావు... శ్లేష. దానికి ఇద్దరూ ఆడపిల్లలే... నిట్టూర్పు. వాళ్ళాయన అవినీతి సొమ్ము బాగా సంపాదిస్తాడు... లేకితనం.

ఒక్క నాలుగు వాక్యాల్లో ఇన్ని రంగరించడానికి చాలా ఐక్యూ కావాలి. పాపాయమ్మ పిన్ని కూడా ఎంబిఏ చదివుంటే తనలాగా సింగపూర్‌లోనో, మలేషియాలోనో సీనియర్ ఎగ్జిక్యూటివ్ అయిపోయి తన తెలివితేటలు వ్యాపారంలోనో, వ్యవహారంలోనో చూపించేది కాదా? మళ్ళీ ప్రశ్న. ఎందుక్కాదు? ఖచ్చితంగా అలానే అయ్యేది. పాపాయమ్మ పిన్నిని కాసేపు ఆఫీస్ ట్రౌజర్, షర్ట్ అండ్ బ్లేజర్‌లో ఊహించుకుంది శైలజ. మెడలో ముత్యాలహారం, కళ్ళకి గోల్డ్ ప్లేటెడ్ ప్రాడా గ్లాసెస్...

ఏమో... ఈ తెలివితేటలు ఇలా వాగడానికే పనికొస్తాయేమో... నిజంగా వేరేచోట పనిచేయవేమో... చేస్తాయా? మళ్ళీ ప్రశ్న.

మన రోజువారీ జీవితంలో అవినీతిని జీర్ణం చేసుకున్నాం... ఆమోదించాం... ఆస్వాదిస్తున్నాం... మరి ఒక ఆడపిల్ల పెళ్ళి

తన క్లాస్‌మేటు సుగుణ బాగుంది... సమాధానం. దానికి పెళ్ళయి ఇద్దరు పిల్లలు... సమాచారం. నీ తోటిదానికి పెళ్ళయి పిల్లలు కూడా ఉన్నారు. నువ్వు మాత్రం ఒంటికాయ సొంటికొమ్ములా ఉన్నావు... శ్లేష. దానికి ఇద్దరూ ఆడపిల్లలే... నిట్టూర్పు. వాళ్ళాయన అవినీతి సొమ్ము బాగా సంపాదిస్తాడు... లేకితనం. ఒక్క నాలుగు వాక్యాల్లో ఇన్ని రంగరించడానికి చాలా ఐక్యూ కావాలి.

చేసుకోకపోతే ఎందుకు ఆమోదించలేకపోతున్నాం? పెళ్ళి తప్పనిసరా? జననాలు తగ్గిపోయి మరణాలు పెరిగిన యుద్ధ సమాజంలో మనం లేమే!

జనాభా వందకోట్లకి పెరిగి దేశానికి భారంగా మారాక పునరుత్పత్తీ, సమాజం మనుగడా ప్రశ్నలు కావే! అయినా ఎందుకీ సామాజిక ఒత్తిడి? సోషల్ ప్రెషర్? పెళ్ళెప్పుడు? పప్పన్నం ఎప్పుడూ? నా తద్దినం ఎప్పుడూ? నీ పిండాకూడు ఎప్పుడు? ఊరోళ్ళకి ఘటశ్రాద్ధం ఎప్పుడు? ఏంటిది?

ఆడపిల్ల కదా అని లోకువా?

పెళ్ళి దేనికి? పునరుత్పత్తి కోసం అయితే అది సమాజం గొడవ. సామాజిక బాధ్యత. అలాకాక మానసిక ఆలంబన కోసం అయితే అది వ్యక్తిగతం. శృంగారం కోసమా? అదీ వ్యక్తిగతమే.

మగాడు శృంగారం కోసం బయటికి వెళ్తే? మాచోమేన్. పాలు పాకెట్‌లో దొరుకుతుంటే ఆవుని ఎందుకు కొనుక్కోవడం? ఏదో సాగుతుంటే పెళ్ళెందుకురా పెదబాబూ...

అదే పని ఆడకూతురు చేస్తే? ఇంకేమైనా ఉందా? ప్రశ్న... బేతాళుడు అడగని ప్రశ్న... విక్రమార్కుడు బదులివ్వని ప్రశ్న... ఇద్దరూ మనుషులే. తప్పొప్పులు ఇద్దరికీ ఎందుకు సమానం కాదు? ఆడన్యాయం... మగన్యాయం... మధ్యలో అన్యాయం.

పాపాయమ్మ పిన్ని వీళ్ళని వదిలేసి వెళ్ళిపోయాక చింతకింది సావిత్రమ్మత్త పెట్టిన ఇడ్డెన్లు కారప్పొడిలో నెయ్యి వేసుకుని తింటుండగా, అత్త ఎంతో సంబరంగా, రహస్యంగా చెవిలో చెప్పిందేంటంటే... పాపాయమ్మ అల్లుడు అనగా సుగుణ మొగుడిది సుగుణం కాదు. వాడికి తాటిపాకలో ఒకత్తీ... మురమళ్ళలో ఒకత్తి ఇలాకాలు ఉన్నారు.

అంటే ఒక అవినీతి ఇంకో అవినీతికి పునాదా? అతడి ఉద్యోగంలో అవినీతిని ఎంజాయ్ చేసినందుకు సుగుణ అతడి నైతిక అవినీతిని కూడా సహించాలా? రాజా... ఈ ప్రశ్నకి సమాధానం తెలిసీ చెప్పకపోయావో భోగం మేళాలు నిషేధించి, ఐటమ్‌సాంగులు, స్టేజి ప్రోగ్రాములను కొనసాగించే ప్రభుత్వాల్లో పొరుడివై పుడతావు... అని శవంలోని బేతాళుడు అనగానే విక్రమార్కుడికి ఒళ్ళు జలదరించింది. ఈ దరిద్రుడికి ఇదేం పోయేకాలం? దీనికన్నా తల వెయ్యివక్కలవుతుంది అనేదే లక్షరెట్లు నయం కాదూ?

అత్త దగ్గర ఫలహారం, ఇత్తడి గ్లాసులో కాఫీ తాగి ముందుకు వెళ్ళిన తర్వాత పాపాయమ్మ పిన్ని ఇంట్లో బొబ్బట్లు, పాకుండలు తింటూ ఉండగా తెలిసిన సమాచారం... వేణుగాడు ఇసాపట్నంలో పెద్ద కాంట్రాక్టు, ఇచ్ఛాపురం పిల్లతో చిన్న ఇల్లూ రెండూ సంబాళిస్తున్నాడు. అతగాడి టెక్కలి భార్య వీడి బాధ పడలేక ఎప్పుడో వాళ్ళ పుట్టింటికి వెళ్ళిపోయింది.

ఎదురుగా పెళ్ళిళ్ళు ఇంత దివ్యంగా వెలిగిపోతున్నా "పెళ్ళెప్పుడు? పప్పు బువ్వెప్పుడు?"... బేతాళ ప్రశ్నలు.

• • •

శైలజకి తను పెళ్ళి చేసుకుని ఊరికి వెళ్తే ఎలా ఉంటుంది అన్న ఊహ వచ్చింది. కొత్త పెళ్ళికూతురిలా తను... ఊరికి కొత్త అల్లుడులా అతను...

"బావగారు భలే ఉన్నారు"

"ప్రభావతమ్మగారి అల్లుడు మంచి అందగాడు"

"భూషణం గారి మనవరాలి మొగుడికి పెద్ద ఉజ్జోగమంట"

ఊళ్ళో పరాచకాలు ఆడే ఆడాళ్ళు... అబ్బురపడే బంధువులు... ఎంత బాగుంటుంది

మధురమైన

ఊహల్లోకి వెళ్ళిపోయింది శైలజ.

తన చిన్నప్పటి ఊరు తనకి కావాలి. బాల్యం ఇచ్చిన తీపి జ్ఞాపకాల ఊరు... ఎప్పుడు గతంలోకి జారిపోయినా మధురమైన ఊహల్ని ఇచ్చే ఊరు... అది తనకి తిరిగి కావాలంటే ఈ ప్రశ్నలకి జవాబు పడేస్తే సరిపోతుంది. మొరిగే కుక్కకి ఓ ఎముక పడేస్తే అదిక మొరగదు. మన ఆలోచనల్ని చెదరగొట్టదు. అలాగే ప్రశ్నలకి జవాబు పడేస్తే మన ఏకాంతంలోకి... మన అందమైన లోకంలోకి వచ్చి అవి విసిగించవు కదా అనుకుంది శైలజ. రేపు అమ్మకి చెబుదాం ఈ పెళ్ళి గొడవ గురించి అనుకుంది శైలజ.

వివేకులు ఇతరుల అనుభవాల నుండి నేర్చుకోగలరు అని ఊరికే అనలేదు. ఎందుకంటే అటువంటి ఓ అనుభవానికి శైలజ సాక్షి అయింది, ఆ మర్నాడే.

శైలజ చిన్నప్పటి క్లాస్‌మేట్ కమ్ బెంచ్‌మేట్ ఉమాదేవి. అదెప్పుడో పెళ్ళి చేసుకుని మొగుడితో పాటు వెదిరేశ్వరపురంలో ఉంటోంది. వాళ్ళకి కొబ్బరితోట అవీ ఉన్నాయి. భర్త వాటిని చూసుకుంటూ ఉంటాడు. ఏ అలవాట్లూ లేని మంచివాడు అని పేరుంది కూడా.

శైలజ, ఉమ కూచుని కబుర్లు చెప్పుకుంటున్నారు ఉమాదేవి ఇంట్లో. ఉమాదేవి మంచి సరదాగా మాట్లాడుతుంది. అది చెప్పే అత్తారింటి కబుర్లకి నవ్వలేక చచ్చిపోతోంది శైలజ. ఈసారి ఊరు వచ్చాక ఇంత హాయిగా, సంతోషంగా ఉండడం ఇదే మొదటిసారి.

ఇంతలో దిగింది ఉమ వాళ్ళ పెద్దమ్మ కూతురు.

రాగానే "ఏం చెల్లీ... మీ ఆయనకి నడుమెలా ఉంది?" అని అడిగింది.

ఉమ మొహంలో నవ్వు తగ్గి ఇబ్బంది కనపడుతోంది.

"బాగానే ఉన్నారు... ఇప్పుడు నార్మల్" అంది ఉమ.

"బరువులు అయ్యో ఎత్తకూడదన్నారు... ఇప్పుడు పర్లేదా" మళ్ళీ బేతాళుడు అక్క రూపంలో అడిగాడు.

"ఊ... పర్లేదు" ఇబ్బందిగా అన్నాడు ఉమ రూపంలోని విక్రమార్కుడు.

"అంటే... కాపరానికీ అదీ... పర్లేదా... లేకపోతే పస్తులేనా" బేతాళుడు రెట్టించాడు.

"ఏమైందే" శైలజ కల్పించుకుంది.

"అయ్యో... నీకు తెలీదా శైలూ... ఈళ్ళాయన కొబ్బరిచెట్టు ఎక్కారు ఒకరోజున... అంత పెద్ద కామందుకి అవసరం లేదనుకో... కానీ కూలాళ్ళు తక్కువ పడితే మన పని మనం చేసుకోడంలో తప్పేంటని ఆయన ఎక్కారు. కానీ కూలోళ్ళ పనులు మనం చేయలేం కదా. ఆళ్ళకి అలవాటు కాబట్టి పర్లేదు. కాలు జారి ఎనక్కి ఇరుచుకుపడితే ఎన్నుపూసకి దెబ్బతగిలి ఆర్నెల్లు మంచం నుండి లేవలా... పెద్ద డాక్టర్లు హైదరాబాదులో చూసి నయం చేశార్లే కానీ... బరువులు ఎత్తకూడదు... సంసారం చెయ్యకూడదు అని చెప్పారు... అయినా పర్లేదులే. ఉమకి ఇద్దరు పిల్లలు... ఇప్పుడు సంసారం చెయ్యకపోతే నష్టం ఏమీ లేదనుకో... అదే పిల్లలు పుట్టకముందు అయ్యుంటే?"

వెధవ బేతాళ బుద్ధి. సమాచారం ఇస్తూ కూడా ప్రశ్న తగిలిస్తాడు వాడు.

శైలజకి చిర్రెత్తుకొచ్చింది. రేపు తన మొగుడు స్నానాల గదిలో కాలు జారి పడ్డా అది కూడా ఇలాగే పెద్ద చర్చ అవుతుందని ఆమెకి అర్థం అయ్యింది. పెళ్ళి ఇలా కొత్త ప్రశ్నలు పుట్టిస్తుందన్నమాట.

"ఇప్పుడు ఉమా వాళ్ళ ఆయన దానితో పడుకుంటున్నాడా లేదా అన్న గొడవ నీకెందుకు? అదొచ్చి నీ మొగుడ్ని ఏమైనా కెలికిందా? కెలికినా ఏం ఉపయోగం... ఆయన రాత్రి ఒంటిగంటదాకా పేకాడి, మందేసి ఆనక ఎక్కడో పాకల్లో

దూరతాడంట కదా... నీకే దిక్కు లేదు... ఉమావాళ్ళ ఆయనకి లేకా, మీ ఆయనకి ఉండీ పెద్ద తేడా ఏముంది అక్కా?" అంది శైలజ.

అక్క మొహం పాలిపోయింది. గులకరాయితో ఎవర్నో కొడుతుండగా అమాంతం బండరాయి వచ్చి మీద పడినట్టు అయింది ఆమె పరిస్థితి. సింగపూరు వెళ్ళినా, పెద్ద ఉద్యోగం చేస్తున్నా అప్పలరామునిలంక రాగానే ఇది లంక రాకాసి అయిపోతుందన్నమాట. చూడు ఎలా మాట్లాడతందో గడుసుగా అనుకుంది అక్క బేతాళం.

ఫ్లోరిడా, మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీలు చేసిన అధ్యయనంలో తేలింది ఏమిటంటే, మనం ఏదైనా విన్నపుడు అందులో సగమే సరిగ్గా వింటాం, సగం వదిలేస్తామని; రెండు నెలల తర్వాత మనం విన్న దానిలో పావు వంతు మాత్రమే గుర్తుంటుంది అని. కానీ శైలజ తన సంభాషణలో వాడిన "నీ క్లయింటుకి అర్థం అయ్యే భాషలో నువ్వు చెప్పదలచుకున్న విషయాలు చెప్పు" అన్న మేనేజ్‌మెంటు సూత్రం ఎంత బాగా పనిచేసిందంటే అక్క బేతాళం తన జన్మలో ఆమె చెప్పిన విషయం మర్చిపోలేదు.

హార్వర్డు బిజినెస్ రివ్యూ ఆన్ ఎఫెక్టివ్ కమ్యూనికేషన్‌లో రాల్ఫ్ నికోలస్, లియోనార్డ్ స్టీవెన్సులు చెప్పింది అదే. మనం వినేదాంట్లో సమాచారం మీద దృష్టి పెడితే అవతలి వారు చెప్పే ఐడియాని మిస్సవుతాం. అదే ఐడియా గుర్తుంటే దానికి సంబంధించిన వివరాలు, సమాచారం కూడా ప్రయత్నం లేకుండానే గుర్తుంటాయి.

శైలజ చెప్పదలచుకున్న విషయం "నీకు కూడా లేనిదాన్ని గురించి అవతలి వాళ్ళని గేలి చేయడం ఎందుకు? అది కూడా నిన్ను వాళ్ళు ఇబ్బంది పెట్టినపుడు" అనే ఐడియా అంతలా అక్కకి ఎక్కిందంటే తన మొగుడి శక్తి సామర్థ్యాల తాలూకు సమాచారం చివరికి సింగపూర్ నుండి వచ్చిన శైలజతో సహా అందరికీ ఓజోమేన్ ప్రచార ప్రకటన మాదిరిగా తెలిసిపోయిందన్న విషయం అర్థం కావటమే.

ఏమైనా అక్కడ మౌనం భగ్నం కావడంతో బేతాళుడు అంతర్థానమయ్యాడు, తాత్కాలికంగానే అనుకోండి.

"ఆయన బాగానే ఉన్నారే... కానీ ఈ ప్రశ్నలకి జవాబు చెప్పలేక ఊరే రావడం మానుకున్నాను... నువ్వు వచ్చావని తెలిసి ఆగలేక వచ్చా" అంది ఉమ.

అక్క బేతాళుడికి శైలజ కొట్టిన దెబ్బ ఆమెకి చాలా సంతోషం ఇచ్చింది. తన మనసులో ఉన్నది తన స్నేహితురాలు అనేసరికి తన కసి తీరినట్టు హాయిగా ఉంది.

నవ్వింది శైలజ.

•••

తను పెళ్ళి ప్రశ్నలు పడలేక పెళ్ళి చేసుకుంటే ప్రశ్నలు ఆగుతాయా? ఊహూ ఆగవు. రేపు తనకి పెళ్ళయ్యాక నీకు పిల్లలెప్పుడు పుడతారు? పుట్టకపోతే ఎందుకు పుట్టలేదు? లోపం నీదా? మీ ఆయనదా? డాక్టరుకి చూపించుకున్నారా? దత్తు పుచ్చుకుంటారా? సరోగసీకి వెళతారా?

మీ ఆయనకి కోపం ఎక్కువంట కదా? నీతో బానే ఉంటాడా?

మీ తాతగారు కమ్యూనిస్టు రాజకీయాలంటూ మీ భూములు తగలేశారు... లేకపోతే బావుండే వాళ్ళు కదా... ఆడపిల్లవి ఉద్యోగం చెయ్యాల్సిన పని ఉండేది కాదు కదా?

అమ్మ ఆరోగ్యం... అమ్మమ్మ అనారోగ్యం... తాతగారి వరిబీజం... బాబాయి విషకుంభం... వ్యాపారంలో హవాలా... వ్యవసాయంలో దివాళా... అబ్బాయి చదువు... పాపాయి బంగారం... ఇంజనీరా? డాక్టరా...

మీ అమ్మానాన్నా విడిపోయారు కదా... రేపు మీ పెళ్ళిళ్ళకైనా ఆయన వస్తాడా? ఆ రెండో ఆవిడ అదే మీ పిన్ని పరమ గయ్యాళట కదా! ఆవిడ పంపుతుందా? ఆవిడ బాధ పడలేక రెండుసార్లు కాలవలో దూకాడు. కావల్సిందే ఆ శాస్తి.

ప్రశ్నలు... జాలి... కాంబో పాకేజి.

తరువాయి భాగం ప్రశ్నలు ఇలా ఉంటాయి కాబోలు.

తన బాల్యం బావుండడానికి కారణం తనకి ప్రశ్నలు ఎదురుకాకపోవడం కాదు. చాలా ప్రశ్నలు తనకి అర్థం కాకపోవడం.

తమ బంధువులు తమతో కలవకపోవడానికి కారణం అమ్మ నాన్నని వదిలేయడం. అమ్మ అతడిని వదిలేయడానికి కారణం ఎంత దారుణమైందో తను ఇప్పుడు గ్రహించగలుగుతోంది.

అమ్మ ఎన్ని ప్రశ్నలు మోసిందో ఇప్పుడు అర్థం అవుతోంది. అందుకే ఆమె ఊరికి రావడానికి అంత ఉత్సాహం చూపించదు.

భాష ఇబ్బందికరమైన ప్రశ్నలు అడగడానికే అయితే ఆ భాష లేకపోవడమో, అర్థం కాకపోవడమో మంచిది. సింగపూర్‌లో భాషా అర్థం కాదు... ప్రశ్నలూ ఉండవు.

మొత్తానికి ఆనందం ఆవిరి అయిపోయింది. ఆవిరి కుడుములు మాత్రం తింటానికి దొరికాయి.

•••

హార్వర్డు బిజినెస్ రివ్యూ ఆన్ ఎఫెక్టివ్ కమ్యూనికేషన్‌లో రాల్ఫ్ నికోలస్, లియోనార్డ్ స్టీవెన్సులు చెప్పింది అదే. మనం వినేదాంట్లో సమాచారం మీద దృష్టి పెడితే అవతలి వారు చెప్పే ఐడియాని మిస్సవుతాం. అదే ఐడియా గుర్తుంటే దానికి సంబంధించిన వివరాలు, సమాచారం కూడా ప్రయత్నం లేకుండానే గుర్తుంటాయి.

తిరిగి వెళ్ళడానికి తయారవుతున్నారు శైలజ... అమ్మ.

వెళ్తున్నామని చెప్పి రావడానికి వెళ్ళిన శైలజను మళ్ళీ అవే ప్రశ్నలు వేయబోయింది పాపాయమ్మ పిన్ని.

"చేసుకుంటాలే పిన్నీ... అవునూ... సుగుణా వాళ్ళాయన మురమళ్ళలో ఎక్కువ ఉంటాడంటగా అక్కడేమైనా భూములు కొన్నారా? సంపాదన అదీ బావుందిగా?" అడిగింది శైలజ. విక్రమార్కుడే బేతాళుడిని దబాయించినట్టు... ఈ ప్రశ్నకి సమాధానం తెలిసీ చెప్పకపోయావో నీ శవం అటాప్సీకి చిక్కి వెయ్యి చీలికలు అవుతుందని బెదిరించినట్టు...

శవంలోని బేతాళుడు బిక్కచచ్చి పోయినట్టు... ప్రశ్నకి ప్రశ్న ఎదురు... దీన్నిక అడక్కూడదు ఏ ప్రశ్నా... కనీసం బాగున్నావా అని కూడా... పాపాయమ్మకి మౌనం విలువా అవసరం బోధపడ్డాయి.

సావిత్రమ్మత్త అదృష్టవంతురాలు... ఏ ప్రశ్నా వేయకుండా క్షేమంగా వెళ్ళిరామ్మా... అంది.

కారు వంతెన మీదుగా ఊరు దాటుతోంది... డ్రెయిను కాలవలో మురుగు ప్రశ్నించని మౌనంలా పొంగుతోంది, అసలే మద్దతు ధర రాని పంట పొలాల్ని ముంచుతోంది... కొత్తగా కట్టిన వంతెన అప్పుడే ఎందుకు బీటలు వారింది? బేతాళ ప్రశ్న.

ఓపికతో సంసార సంగతులు ఆరా తీసే ఓటరు బేతాళుడు ఎన్నుకున్న విక్రమార్కుడ్ని అడగని ప్రశ్న... నోరెక్కడ తెరవాలో, ప్రశ్న ఎక్కడ ఎక్కుపెట్టాలో తెలిసిన బేతాళుడు... పొదరిళ్ళలోని కుందేళ్ళని ప్రశ్న ములుకుతో పొడవడం కాదు... ములుగర్రతో పైనాలను పొడవాలని స్పృహలేని బేతాళుడు.

•••

రాజుకి ఈవిధంగా మౌనభంగం కలగగానే బేతాళుడు శవంతో సహా మాయమై తిరిగి చెట్టెక్కాడు.

కథ చదవడం ముగించింది శైలజ.

మనం మాట్లాడకపోతే బేతాళుడు నసపెడుతూనే ఉంటాడు. మనం మాట్లాడితే మాయమైపోతాడు. ఏంటో ఇది! విక్రమార్కుడికి రేడియో జాకీ ఉద్యోగం ఇచ్చి మౌనంగా ఉండమన్నట్టుంది అనుకుంది నవ్వుకుంటూ.

....

రచయిత సెల్ : 94407 17171

ఇవీ వచ్చాయి

దానాలలో కన్నా గొప్పదానం
(అవయవదాన కథానికలు)
పేజీలు : 114, **వెల :** రూ.60

బుజ్జి కథలు
పేజీలు : 56, **వెల :** రూ.30

విజయచంద్ర (పిల్లల నవల)
పేజీలు : 35, **వెల :** రూ.25
రచన : డా. వేదగిరి రాంబాబు
ప్రతులకు : 93913 43916

బలివాడ కాంతారావు
స్మారక కథానికా సంకలనం - 2016
సంకలనం : డి.ఎస్.వి. గోపీకృష్ణ
పేజీలు : 186, **వెల :** రూ.100
ప్రతులకు : 98665 39993

మా భూమి (నాటకం)
రచన : సుంకర సత్యనారాయణ
వాసిరెడ్డి భాస్కరరావు
పేజీలు : 86, **వెల :** రూ.60

భారత స్వాతంత్ర్య సమరవీరులు
రచన : కందిమళ్ళ ప్రతాపరెడ్డి
పేజీలు : 238, **వెల :** రూ.175
ప్రతులకు : నవచేతన, ప్రజాశక్తి

విద్వన్మణి (జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి గారి సాహిత్యానుశీలనం)
రచన : జంధ్యాల కుసుమకుమారి
పేజీలు : 318, **వెల :** రూ.150
ప్రతులకు : 73820 06600

శ్రీ వేదవ్యాసకృత
అష్టాదశ పురాణములు
రచన : ఎం.వి. నరసింహారెడ్డి
పేజీలు : 296, **వెల :** రూ.300
ప్రతులకు : 98491 10922

బమ్మెర పోతన రచించిన
వీరభద్ర విజయము
వ్యాఖ్యానం: కాశీభొట్ల సత్యనారాయణ
పేజీలు : 400, **వెల :** రూ.225
ప్రతులకు : ప్రముఖ పుస్తక కేంద్రాలు

శ్రీ గణేశ తత్త్వము
వ్యాఖ్యాత: కాశీభొట్ల సత్యనారాయణ
పేజీలు : 90, **వెల :** రూ.36
ప్రతులకు : 0866 2421052

కొత్త పుస్తకాలు

తీపి గుర్తుల భాండాగారం

ప్రస్తుత సామాజిక, ఆర్థిక ప్రపంచంలో సరదాలు, సరసాలు అపురూపమయిపోయాయి. నిత్యం రకరకాల మానసిక ఒత్తిళ్లు, టెన్షన్లు! ఇటువంటి విపరీత పరిస్థితుల్లో ఎడారిలో ఒయాసిస్సులా బాల్య స్మృతులు, అందులోనూ పాఠశాల జ్ఞాపకాలు ఎంతో ఊరటనిస్తాయి. తెన్నేటి కోదండరామయ్య రాసిన 'మా బడి' పుస్తకం ఆ పనే చేసింది.

'గుర్తుకొస్తోంది...' అనే సినిమా పాటలా ఈ పుస్తకం ప్రతి వారికీ స్కూలు జ్ఞాపకాలను మనసులోకి తెచ్చి ఎంతో రిలీఫ్ ఇస్తుంది. ఆయన ఈ పుస్తకం వెలువరించింది 1950ల ప్రాంతంలో. అప్పటికి యాభై ఏళ్ల ముందు నాటి బాల్య, పాఠశాల స్మృతులను ఆయన ఇందులో పొందుపరిచారు. అంటే ఇవన్నీ వందేళ్ల నాటి కబుర్లన్నమాట. అయినా వీటిని చదువుతుంటే ఇప్పటి తరానికి సైతం తమ స్కూలు జీవితం జ్ఞాపకం రాకుండా ఉండదు. ఏ కాలమైనా ఎవరికైనా స్కూలు జీవితం ఇదే విధంగా ఉంటుందేమో అనిపిస్తుంది. పాఠశాల నుంచి కళాశాల వరకూ విద్యార్థి జీవితంలోని అన్ని కోణాలు ఇందులో ప్రతిఫలిస్తాయి. విద్యార్థి దశ అనుభవాలతో పాటు, అప్పటి సామాజిక పరిస్థితులు, ఉపాధ్యాయుల తీరుతెన్నులు, బోధన వ్యవహారాలు, అప్పటి నాటకాలు, చమత్కారాలు, సరదాలు, తమాషాలు వగైరాలన్నిటినీ తెన్నేటి కోదండరామయ్య కళ్లకు కట్టించారు. విద్యార్థి స్మృతుల గురించి తెలుగులో వచ్చిన ఈ మొదటి పుస్తకంలో స్కూలు జీవితంతో పాటు, ఆయన రాసిన తేట తెలుగు కూడా మైమరిపిస్తుంది. అరమరికలు లేని జీవితాలు అప్పటివి. ఇప్పటి హిపోక్రసీ అప్పట్లో కనిపించదు. అటు ఉపాధ్యాయులలోనూ, ఇటు విద్యార్థులలోనూ చిత్తశుద్ధి, నిజాయతీ, అమాయకత్వం కనిపిస్తాయి. కోదండ రామయ్య వ్యాసాల్లో అవన్నీ వ్యక్తమవుతాయి. ఇది ఒక రకంగా స్వీయ చరిత్ర కావచ్చు కానీ, ఇది అన్ని వేళలా, అందరూ హాయిగా చదువుకుని ఆనందించవచ్చు. విద్యార్థి జీవితం అనుభవించినవారికే కాదు, ఉపాధ్యాయ జీవితం అనుభవించినవారికి కూడా 'నా మీదేనట్రోయ్' అనే భావన తప్పనిసరిగా కలుగుతుందనడంలో సందేహం లేదు. హాస్య రచనల్లో మేటి దిగ్గజాలైన శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, భమిడిపాటి కామేశ్వరరావు సైతం మెచ్చుకున్న హాస్య గ్రంథం ఇది.

- జి. రాజశుక

మా బడి, తెన్నేటి కోదండరామయ్య
పేజీలు: 280, **వెల:** రూ.220, **ప్రతులకు:** విశాలాంధ్ర, w

ఎప్పుడో గాలిలో అల్లుకున్న పరిమళం ఇప్పటికీ గాలిని వదిలి వెళ్లటానికి నిరాకరిస్తున్నట్లుగా ఒకింత తాజాదనపు ఛాయ ఉంది ఈ కవిత్వంలో. మసక వెన్నెల రాత్రిలో ఒడ్డుకు కాస్త వాలినట్లుగానూ, అడవిలో ఎక్కడో ఒంటరిగా తపస్సు చేసుకుంటున్న నిశ్శబ్దాన్ని రెప్పార్పకుండా చూస్తున్నట్లుగానూ కూడా ఉంటుంది. ఈ కవిత్వం స్పష్టతలోంచి మిస్టిక్ సర్రియలిజం ఉక్కపోతలోకి, మళ్ళీ అందులోంచి పోస్ట్‌మోడ్రన్ వెక్కిళ్లలోకి సాగుతుంది. ఒక ఏకసూత్రత తెగి పోగులు పడి, ముడులు పడి మళ్ళీ ఏకసూత్రతను తొడుక్కోడానికి చేసే ప్రయత్నమూ కనిపిస్తుంది.

ఇదంతా రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల గ్రహీత సౌభాగ్యకుమార మిశ్రా కవిత్వం. ఎప్పుడెప్పుడు, కింద పడిన అద్దంలా పగిలి చెల్లాచెదురవుదామా, అందులో ప్రతిబింబాల్ని చూసుకుందామా అన్నట్లుంటాయి మిశ్రా కవితలు. వాటిలో కనిపించే

మిస్టిక్ సర్రియలిజం, ఆధునికతల కలబోత

ఆధునికత మనల్ని తడుముతుంటే ఒకింత ఆశ్చర్యమూ కలుగుతుంది. వీటన్నిటి మధ్య మిశ్రా తన కవితావనిలో హఠాత్తుగా ఎక్కడో తప్పిపోతాడు. ఆ తర్వాత కొన్నిసార్లు కనిపించనూవచ్చు, కొన్నిసార్లు పాఠకుడికంటా వెతుక్కుంటూనే ఉండొచ్చు. కన్‌స్ట్రక్షన్‌కి, డిస్ట్రక్షన్‌కి మధ్య కానితనాన్నేదో పట్టుకోవడానికి తాపత్రయపడతాయి మిశ్రా కవితలు. ఆ కానితనం, అందులోని పారడాక్స్ చాలాచోట్ల ఒక అయోమయంగా పాఠకుడ్ని కమ్ముకుంటుంది. తెగేదాన్ని అక్షరంలో పట్టుకోవడమే కష్టమైతే దానికి అనువాదాన్ని తొడగడం మరింత పరీక్ష. 'ప్రయాసపడి' ఆ పరీక్షలో గట్టెక్కారు ఒకనాటి ఆయన సహచరులు వేలూరి వేంకటేశ్వరరావు, వెనిగళ్ల బాలకృష్ణరావులు. ఒడియా మూలకవిత్వాన్ని కూడా ఈ సంపుటిలో పొందుపరచడం ప్రత్యేకత. కవిత్వం మీద గాఢానురక్తి ఉన్నవాళ్లు మాత్రమే చదవగల కవిత్వం ఇది.

- శ్రీ

అవ్వయ (ఒరియా కవితలు), సౌభాగ్య కుమార మిశ్రా
తెలుగు : వేలూరి వేంకటేశ్వరరావు, వెనిగళ్ల బాలకృష్ణరావు,
పేజీలు : 164, **వెల :** రూ.60, **ప్రతులకు :** విశాలాంధ్ర, నవచేతన

హెపటైటిస్ తగ్గదని ఎవరన్నారు?

హెపటైటిస్ వైరస్ సోకితే ఇక జీవితం ముగిసినట్లే. ఈ భయం చాలా మందిలో ఉంది. నిజానికి హోమియో వైద్యంతో హెపటైటిస్ వైరస్‌ను కట్టడి చేయవచ్చు. కాలేయంపై ప్రభావం చూపే వైరస్‌లలో ముఖ్యమైనవి హెపటైటిస్-బి, హెపటైటిస్-సి.. హెపటైటిస్ బి వైరస్ సోకగానే బయటకు ఎటువంటి లక్షణాలు కనిపించవు. కొంత కాలం పాటు వారు ఆ వైరస్ శరీరంలో నిద్రాణంగా ఉంటుంది. తరువాత మెల్లమెల్లగా కాలేయాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రాణాంతంగా మారుతుంది. లివర్ క్యాన్సర్, సిర్రోసిస్, వైరల్ హెపటైటిస్ వ్యాధులు రావడానికి కారణమవుతుంది. రోగనిరోధక వ్యవస్థ తగ్గడం వలన కాలేయ విధులకు ఆటంకం ఏర్పడుతుంది. దీనివల్ల కాలేయంలో వాపు వచ్చి పలురకాల సమస్యలు తలెత్తుతాయి.

లక్షణాలు

హెపటైటిస్ వైరస్ శరీరంలోకి ప్రవేశించిన వెంటనే లక్షణాలు బయటపడవు. రోగలక్షణాలు కనిపించడానికి చాలా ఏళ్లు పడుతుంది. కొంతమందిలో మాత్రం వైరస్ సోకిన కొద్దిరోజులకే కామెర్లు వస్తాయి. దీనిని ఎక్యూట్ స్టేజ్‌గా చెప్పవచ్చు. ఈ దశలో వ్యాధి దానంతట అదే తగ్గిపోతుంది. కొంతమందిలో ఈ వైరస్ తొలగిపోకుండా, శాశ్వతంగా శరీరంలో ఉంటూ బలం పెంచుకుంటూ పోతుంది. దీనిని క్రానిక్ స్టేజ్ అంటారు. ది. కాళ్లవాపు, పొట్ట ఉబ్బరం, వాంతులు, ఆకలి తగ్గిపోవడం, వాంతులు, మూత్రం పచ్చగా రావడం, కళ్లు పసుపుపచ్చగా మారడం, జ్వరం, ఒళ్లు నొప్పులు అధికంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

హోమియో చికిత్స

రోగి శారీరక మానసిక లక్షణాలను పరిశీలించి చికిత్స అందించడం ద్వారా మంచి ఫలితం ఉంటుంది.

కిడ్నీలో రాళ్లకు సర్జరీ ఎందుకు?

కిడ్నీలో రాళ్లంటే సర్జరీ కోసం పరుగెత్తుతారు. వేలకు వేలు డబ్బులు పెట్టి ఆపరేషన్ చేయించుకుంటారు. నిజానికి ఎలాంటి సర్జరీ అవసరం లేకుండానే కిడ్నీలో రాళ్లను తొలగించుకోవచ్చు. హోమియో చికిత్స తీసుకుంటే మళ్లీ రాళ్లు ఏర్పడే అవకాశం కూడా ఉండదు.

లక్షణాలు

